జాతీయ దినపత్రిక

Postal Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :355 | పేజీలు 8 | వెల : 5 | ఆదివారం 14 సెప్టెంబర్ 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY

వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/-

బ్లాక్ & వైట్ పేజి
బ్యాక్ పేజి : 20,000/-
ఇన్నర్ పేజి : 20,000/-
ఫ్రంట్ పేజి : 30,000/-

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



# వచ్చే జూన్‌లో ఎగరనున్న విమానాలు


## తుదిదశకు భోగాపురం ఎయిర్‌పోర్ట్ పనులు

## పనులను పరిశీలించిన మంత్రి రామ్మోహన్ నాయుడు

విజయనగరం: భోగాపురం ఎయిర్‌పోర్టు నుంచి విమాన సర్వీసులు 2026 జూన్‌లో ప్రారంభమవుతాయని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు అన్నారు. ఇప్పటికే శరవవేగంగా పనులు పూర్తవుతున్నాయని అన్నారు. విమానాశ్రయ నిర్మాణ పనులను శనివారం ఆయన పరిశీలించారు. పనుల పురోగతి, పూర్తికావాల్సిన నిర్మాణాలు, తదితర అంశాలపై నిర్మాణ సంస్థ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్ని సవాళ్లు ఎదురైనా జీఎంఆర్ సంస్థ పనులు ఆపడం లేదన్నారు. ఓ వైపు వర్షాలు కురుస్తున్నా ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు మాత్రం కొనసాగుతున్నాయని చెప్పారు. ఇప్పటి వరకు 86 శాతం ఎయిర్‌పోర్టు నిర్మాణం పూర్తయిందని చెప్పారు. విశాఖ నుంచి రోడ్డు కనెక్టివిటీ–కి సంబంధించి అనేక సార్లు సమీక్షలు నిర్వహించామన్నారు. మొత్తం 7 పాయింట్లు– గుర్తించామని చెప్పారు. మార్చి, ఏప్రిల్‌లోగా ఈ రహదారి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఎలివేటెడ్ కారిడార్ కూడా ప్రతిపాదనలో ఉంది. బీచ్ కారిడార్ నిర్మాణం కోసం కూడా డీపీఆర్ సిద్ధం చేస్తున్నాం. విశాఖ నుంచి కొచ్చికి కనెక్టివిటీ– కోసం వినతులు వచ్చాయి.

విశాఖ నుంచి అంతర్జాతీయ కనెక్టివిటీ– పెంచేందుకు దృష్టి సారించామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. రన్ వే, ఎర్త్ వర్క్, ట్యాక్సీ స్టాండ్ 100 శాతం పనులు అయ్యాయని.. –టె–ర్మినల్ 79, ఏటిసి 90, బిల్డింగ్స్ 62, కనెక్టింగ్ రోడ్లు 68 శాతం పూర్తయిందని వెల్లడించారు. 2026 జూన్ లో ఎయిర్ పోర్ట్ కార్యకలాపాలు ప్రారంభిస్తామని శుభవార్త చెప్పారు. విశాఖ నుంచి ఎయిర్ పోర్ట్ రాకపోకల కోసం సులభతరమైన రవాణా సౌకర్యం కల్పిస్తామని స్పష్టం చేశారు.

ఏప్రిల్ 2026 లోపు ఏడు రహదారులను పూర్తి చేస్తామని వివరించారు. ఎయిర్ పోర్ట్ అనుసంధానంగా బీచ్ కారిడార్ పనులు త్వరలో ప్రారంభిస్తామన్నారు. గత ప్రభుత్వంలో వ్యక్తిగత ప్రయోజనాల కోసం బీచ్ కారిడార్ ఎలైన్మెంట్ మార్చారన్నారు. పెట్టు–బడిదారులను భయపెట్టి అభివృద్ధిని అడ్డుకుంది వైసీపీ అని విమర్శించారు..



## సమస్యలు, సవాళ్లు దాటి.. సంక్షేమం,

# అభివృద్ధి ఇస్తున్నాం

అమరావతి: జిల్లా ఎస్పీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.7 జిల్లాలకు ఎస్పీలుగా కొత్త అధికారులని, మరో 7 జిల్లాలకు ఇతర జిల్లాల నుంచి ప్రభుత్వం బదిలీలు చేసింది. 12 జిల్లాల్లో ప్రస్తుతం ఉన్నవారినే ఎస్పీలుగా కొనసాగించింది. 26 జిల్లాల ఎస్పీలు చంద్రబాబుతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ప్రభుత్వ విధానాలు, ఆలోచనలు, లా అండ్ ఆర్డర్ సహా పలు అంశాలపై ఎస్పీలకు సీఎం దిశా నిర్దేశం చేశారు. అనంతరం మంత్రులు, సెక్రటరీలతో సీఎం సమావేశం అయ్యారు. 15, 16 తేదీల్లో జరిగే కలెక్టర్ల కాన్ఫరెన్స్ అజెండా, నిర్వహణపై ముఖ్యమంత్రి చర్చించారు. అధికారుల బదిలీలతో పాలనలో వేగం పెంచే ప్రయత్నాల్లో ముఖ్యమంత్రి ఉన్నారు. మంత్రులు మరింత సమర్ధంగా, ప్రభావవంతంగా పనిచేయాలని సీఎం సూచించారు. సమస్యలు, సవాళ్లు దాటి సంక్షేమం, అభివృద్ధి ఇస్తున్నాం.. ఇప్పుడు పాలనలో వేగం పెరగాలంటూ మంత్రులకు, ఉన్నతాధికారులకు సీఎం స్పష్టం చేశారు.



2లో..

# అమరావతిపై నాలుక మడత మాటలు

ఆనాడు మూడుముక్కలాట ఆడింది వారే

ఇప్పుడు మాట మార్చిమాట్లాడిందీ వారే

వైకాపా తీరు మారకుంటే 11 సీట్లు కూడా రావు

డయేరియా మరణాల వార్తలు అబద్ధం

మీడియా సమావేశంలో మంత్రి నారాయణ

# దేశానికి మణిహారం మణిపూర్

మణిపూర్‌ను దేశంతో అనుసంధానం చేస్తాం

రూ.7 వేల కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం


మణిపూర్ అల్లర్ల బాధితులకు పరామర్శ

శాంతియుతవాతవరణంతోనే అభివృద్ధి సాధ్యం

రెండేళ్ల తరవాత మణిపూర్‌లో పర్యటించిన ప్రధాని మోడీ

మోడీ రాకతో భారీగా భద్రతా ఏర్పాట్లు

మణిపుర్ ప్రజల వెంట భారత ప్రభుత్వం ఉందని మోడి స్పష్టం చేశారు. జాతుల మధ్య ఘర్షణలకు కేంద్రమైన చురాచంద్‌పుర్ జిల్లాకు చేరుకున్నారు. అక్కడ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. హింసాత్మక ఘటనల వల్ల నిరాశ్రయులైన వారితో మాట్లాడారు. 2023లో ఈ ఘర్షణలు చోటుచేసుకోగా.. రెండేళ్ల తర్వాత మోడీ ఆ రాష్ట్రానికి వెళ్లారు. శరణార్థి శిబిరాల్లో ఉన్న చిన్నారులను పలకరించారు.



2లో..



2లో..

# సుపరిపాలన వేళ వైషమ్యాల కుట్రలు


## జనసైనికులు అప్రమత్తంగా ఉండాలి

## డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ పిలుపు

సామాజిక మాధ్యమాల ముసుగులోనో.. యూట్యూబ్ ఛానెళ్ల పేరుతోనో.. మరో మార్గంలోనో కులాలు మధ్య, మతాల మధ్య చిచ్చుపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా కుయుక్తులతో సమాజంలో అశాంతి, అభద్రత కలిగించే వ్యక్తుల నైజాన్ని గత పదేళ్లుగా చూస్తున్నామని ఆయన వివరించారు.




కలెక్టర్ ఛాంబర్ లో కర్నూలు జిల్లా కలెక్టర్ గా ఉదయం 10.40 గంటలకు బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి గారు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సర్వమత పెద్దలు ప్రార్థనలు నిర్వహించి కలెక్టర్ డా.ఏ.సిరి గారిని ఆశీర్వదించారు.ఉదయం ప్రతినిధి -కర్నూల్



కలెక్టర్ ఛాంబర్ లో కర్నూలు జిల్లా కలెక్టర్ గా ఉదయం 10.40 గంటలకు బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి గారు కర్నూల్ -ఉదయం ప్రతినిధి




బాధ్యతలు స్వీకరించడానికి ముందు కలెక్టర్ కార్యాలయం లో కలియ తిరిగిన జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి గారు ఉదయం ప్రతినిధి కర్నూల్



# బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్.

కర్నూల్ -ఉదయం ప్రతినిధి

**డా.ఏ.సిరి గారు**





కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గా పనిచేసి బదిలీ అయిన పి.రంజిత్ బాషా గారిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి గారు



రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్ గారిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి గారు



జిల్లా కోర్టు లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి గారిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి గారు కర్నూల్ ఉదయం ప్రతినిధి




జిల్లా కలెక్టర్ గారికి అభినందనలు తెలియచేస్తూ పుష్ప గుచ్ఛం అందించిన జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య గారు, డి ఆర్వో, ఇతర జిల్లా అధికారులు కర్నూల్ ఉదయం ప్రతినిధి





# 32 కోట్లు తో లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ప్రారంభం. బద్వేల్ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి

బద్వేలు ఉదయం ప్రతినిధి



బద్వేలు నియోజకవర్గంలోని కాశినాయన మండలంలో ఇటుకలపాడు , సావిశెట్టిపల్లె , కొండరాజు పల్లె ,వరికుంట్ల గ్రామాల చెరువులకు బ్రహ్మ సాగర్ ఎడమ కాలువ నుండి లిఫ్ట్ ద్వారా చెరువులకు నీరు నింపేందుకు 32 కోట్లు రూపాయలతో పనులు ప్రారంభించిన బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి బద్వేల్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్న, బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నరిశెట్టి సుప్రజ కాంట్రాక్టర్ పద్మనాభ రెడ్డి లు కలసి సావిశెట్టిపల్లె దగ్గర శనివారం శంకుస్థాపన చేసి పనిని ప్రారంభించారు అనంతరం బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ రితీష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కాశినాయన మండలంలో తెలుగు గంగ కాలువకు ఎగువన ఉండే గ్రామాల ప్రజలకు ఐదువేల ఎకరాలకు నీరు అందించడమే లక్ష్యమని అంతేకాకుండా రైతులు ఎలాంటి ఇబ్బంది పడకుండా ఉండాలంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం రైతుల అదృష్టమని కాశినాయన మండలంలో ఎమ్మెల్సీ సొంత మండలం అయినప్పటికీ ఆయన చేసింది ఏమీ లేదు అని ప్రజలను మభ్యపెట్టడం తప్పితే ఆయన ఏమి చేయలేదన్నారు ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు రైతులందరూ కాంట్రాక్టర్ కు సహకరించి పనులకు ఎటువంటి ఆటంకం కలగకుండా దగ్గర ఉండి ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా చూసుకోవాలని తెలుగు గంగ డి ఈ శ్రీకాంత్ రెడ్డి ఏఈ రమణారెడ్డిలకు సూచించారు రితీష్ రెడ్డిని విలేకరులు కత్తెరగండ్ల శివాలయం గురించి మీరేమంటారు అంటే నాకు డాక్యుమెంట్ ఇవ్వండి నేను ప్రెస్ మీట్ పెడతాను అని రితీష్ రెడ్డి చెప్పారు అంతేకాకుండా ఓబులాపురం నుండి వరికుంట్ల వరకు రోడ్డు చాలా అద్వానమైన పరిస్థితిలో ఉన్నది కంపచెట్లు తొలగించాలని వెంటనే తొలగిస్తామని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ జోగ్గారిపల్లె తిరుమలరెడ్డి , డిప్యూటీ తాసిల్దార్ రవిశంకర్, కాశినాయన మండలం ఎస్సై యోగేంద్ర, పోరుమామిళ్ల బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు నాగేంద్ర , కాశినాయన మండలం క్లస్టర్ ఇంచార్జ్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి, సొసైటీ చైర్మన్ బంగారు గురువిరెడ్డి , సర్పంచ్ ఖాజావలి, మాజీ మార్కెట్ చైర్మన్ చెన్న రాయుడు, పోరుమామిళ్ల టిడిపి నాయకులు చిన్న వెంకటసుబ్బయ్య, కృష్ణారెడ్డి, ఎంపిటిసి రమణ, ఇటుకులపాడు డీలర్ నాగేష్ , సుబ్బారెడ్డి, ఉప్పులూరు పోలిరెడ్డి , పంగా రవీంద్రారెడ్డి, కోడిగుడ్లపాడు శ్రీనివాసులు రెడ్డి, దున్నెపు కృష్ణారెడ్డి , విజయ్ రెడ్డి , వడ్డమాను విజయ కుమార్ రెడ్డి, రోహిత్ రెడ్డి పోలీస్ కానిస్టేబుల్ వెంకట సుబ్బయ్య ,సుబ్బరాయుడు టిడిపి నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జపనీస్ ఆశ్చర్యకరమైన పరిశోధన

చైతన్య హాస్పిటల్, కరీంనగర్ డాక్టర్ డిసి. తిరుపతిరావు ఎండి..

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్



ఆహార లోపాల వల్ల మాత్రమే ఆమ్లత్వం కలుగుతుంది, కానీ ఒత్తిడి వల్ల కూడా ఇది ఎక్కువగా ఉంటుంది.రక్తపోటు, ఉప్పగా ఉండే ఆహారాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల మాత్రమే కాదు, ప్రధానంగా భావోద్వేగాలను నిర్వహించడంలో, లోపాల వల్ల కూడా వస్తుంది.
కొలెస్ట్రాల్, కొవ్వు పదార్థాల వల్ల మాత్రమే కాదు, అధిక సోమరితనం, లేదా నిశ్చల కదలని, జీవనశైలి కూడా ఎక్కువ బాధ్యత వహిస్తుంది.
ఆస్తమా, ఊపిరితిత్తులకు ఆక్సిజన్ సరఫరా అంతరాయం వల్ల మాత్రమే కాదు, తరచుగా విచార కరమైన భావాలు, ఊపిరితిత్తులను అస్థిరంగా మారుస్తాయి.మధుమేహం, గ్లూకోజ్ ఎక్కువగా తీసుకోవడం వల్ల మాత్రమే కాదు, క్లోమం పనితీరును దెబ్బతీస్తుంది.మూత్రపిండాలలో రాళ్లు: కాల్షియం ఆక్సలేట్ నిక్షేపాలవల్ల మాత్రమే కాకుండా, భావోద్వేగాలు మరియు ద్వేషం వల్లకూడా కలుగుతాయి.స్పాండిలైటిస్: %బా4బా%5 లేదా గర్భాశయ రుగ్మత వల్లమాత్రమే కాదు: కానీ భవిష్యత్తు గురించి భారం లేదా అధిక చింతలు వల్లకూడా ఎక్కువ.మనం ఆరోగ్యంగా ఉండాలనుకుంటే ముందుగా మీ మనసును సరిచేసుకోండి:క్రమం తప్పకుండా వ్యాయామాలు చేయండి.
కదలండి.ధ్యానం చేయండి.నవ్వండి మరియు ఇతరులను కూడా నవ్వించండి.
స్నేహితులను తయారు చేసుకోండి.ఈ కార్యకలాపాలు మీ ఆత్మ, మనస్సు మరియు శరీరాన్ని బలోపేతం చేయడానికి మీకు సహాయపడతాయి.ఆరోగ్యంగా ఉండండి మరియు మీ జీవితాన్ని ఆస్వాదించండి.
ఎక్కువగా కంపించండి.. చైతన్య హాస్పిటల్ కరీంనగర్ డాక్టర్ డిసి. తిరుపతిరావు ఎండి.. అన్నారు.

# గుంటూరు జీటి రోడ్డుపై గుంతలు వెంటనే పూడ్చాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు, ఉదయం న్యూస్, సెప్టెంబర్ 13 :



గుంటూరు నగరంలో భారీ వర్షాల కారణంగా జీటి రోడ్డుపై ఏర్పడిన గుంతలను గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి శనివారం స్వయంగా పరిశీలించారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గుంతలను వెంటనే పూడ్చి, ఎప్పటికప్పుడు రోడ్డు పరిస్థితిని పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. చుట్టగుంట సెంటర్ నుండి మార్కెట్ సిగ్నల్ వరకు నూతన బిటి రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపినట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలు నాణ్యమైన రహదారులపై సురక్షితంగా ప్రయాణించడానికి చర్యలు వేగవంతం చేస్తున్నాం. వర్షాకాలంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం మా బాధ్యత. ప్రజల భద్రత, సౌకర్యం కోసం రహదారి అభివృద్ధి పనులను ప్రాధాన్యతతో పూర్తి చేస్తాం అని హామీ ఇచ్చారు.

# భాష్యం నివాస్ హిందీ దివాస్ !!!

ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి



ఎమ్మిగనూరు పట్టణంలో భాష్యం పాఠశాలలో హిందీ దివాస్ ఘనంగా జరుపుకున్నారు. భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ , రాయలసీమ (5) జెడ్ఈఓ మాచాని కవిత ఆదేశాల మేరకు హిందీ భాష దినోత్సవం జరుపుకోవడం జరిగింది. దేశ అధికార భాషగా హిందీని స్వీకరించినందుకు గుర్తుగా ప్రతి సంవత్సరం హిందీ దివస్ లేదా జాతీయ హిందీ దినోత్సవం జరుపుకుంటామని భాష్యం జెడ్ఈఓ మాచాని కవిత అన్నారు. దేవ నాగరిలిపిలో ఉన్న హిందీ భాషను సెప్టెంబర్ 14 1949 భారతదేశ అధికారిక భాషగా స్వీకరించారని మొదటి హిందీ దివస్ సెప్టెంబర్ 14 .1953 నా నిర్వహించారని తెలిపారు. భారత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజపేయి 1977లో ఐక్యరాజ్యసమితిలో హిందీలో ప్రసంగించడం గమనార్హం అన్నారు. బాషా పట్ల తన మద్దతును ఆయన తెలియజేశారన్నారు ఈరోజు యువత రాన్ని హిందీలో మాట్లాడేలా ప్రోత్సహిస్తున్నారు పాఠశాలలు విశ్వవిద్యాలయాలు ఇతర విద్యాసంస్థలు హిందీ దివస్ పురస్కరించుకొని బహుళ కార్యక్రమాలను నిర్వహిస్తాయన్నారు. ముఖ్యంగా హిందీ భాషకు భాష్యం నివాసిగా భాష్యం విద్యాసంస్థలు వెలుగొందుతున్నాయన్నారు 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో 43.6% మంది ప్రజలు హిందీ మాట్లాడతారని గుర్తించారు. అదేవిధంగా భాష్యం ప్రిన్సిపల్ నాగరాజ్ సార్ గారు విద్యార్థిని ఉద్దేశించి హిందీ భాష ప్రాముఖ్యతను గురించి కొనియాడారు. భాష్యం పాఠశాల హిందీ ఉపాధ్యాయుడు ఉరుకుందు
మాట్లాడుతూ భారతదేశానికి హిందీ భాష కిరీటం లాంటిది అంటూ కొనియాడారు ఈ సందర్భంగా విద్యా ర్థులు హిందీ పద్యాలు గేయాలు ఆలపించారు హిందీ కవులు కబీర్దాస్ రహీం మీరాబాయి సుభద్ర కుమారి చౌహాన్ వంటే వివిధ రకాల వేషధారణలో విద్యార్థులు పలువురిని అలరించారు హిందీ ఉపాధ్యాయులు సమీ ఉల్లా, ఉరుకుందు, శశికళలను విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

# భారీ వర్షాలతో నట్టేటమునిగిన రైతన్న

"ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలు తడిసిన పంటలు

పత్తికొండ నూర్: (ఉదయం న్యూస్)



రాష్ట్రంలో ఏర్పడిన అల్ప పీడనం కారణంగా ఎడతెరిపిలేని వర్షాలు కురవడముతో చేతికొచ్చిన అన్ని రకాల పంటలు తడిసి తీవ్ర నష్టం వాటిల్లిందని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. పత్తికొండ మండల గ్రామాల్లో, చిన్నహుల్తి, దూదెకొండ, చందోలి, హొసూరు, పెద్దహుల్తి' జూటూరు' ఆయా గ్రామాల్లో ప్రధాన పంట అయిన వేరుశనగ, పత్తి ఆయుధాలు, ఉల్లి పంట, పైరుకు వచ్చిన అగ్గి తెగులు తో రైతు తీవ్రంగా నష్టపోయి సంఘటన చోటు చేసుకుంది . నాడు అనావృష్టి తో రైతులు ఇబ్బంది పడితే నేడు అతివృష్టి వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే పత్తి, మిరప తదితర చేతి కొచ్చిన పంటలు నాశనం కావడంతో రైతులు విలవిల పోతున్నారు. పెట్టిన పెట్టుబడులు రాక రైతులు కన్నీటి గాథ కొరకరాని కొయ్యగా మారిందని రైతులు ఆవేదన చెందారు. చేసిన పంట అప్పులు ఎలా తీర్చాలో దిక్కుతోచని పరిస్థితి ఏర్పడిందని రైతులు తలలు బాదుకుంటున్నారు. సంబంధిత ప్రభుత్వ అధికారులు పంటల నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం ద్వారా అందించే నష్టపరిహారా ఇవ్వాలని రైతులు కోరుతున్నారు

# పబ్లిక్ హెల్త్ సెంటర్ భూమి పూజ కార్యక్రమం

ఉదయం న్యూస్ చాగలమర్రి



చాగలమర్రి మండలం ముత్యాలపాడు గ్రామంలో కోటి 93 లక్షల రూపాయలతో పబ్లిక్ హెల్త్ సెంటర్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...ప్రభుత్వం ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలు ఎన్నో చేస్తున్నారని అందులో భాగంగానే ముఖ్యంగా ప్రజల హెల్త్ సమస్యల గురించి ఎక్కువగా దృష్టి పెడుతున్నారని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు తెలిపారు...గత ప్రభుత్వంలో ఆళ్లగడ్డలో 50 పడకల హాస్పిటల్ కట్టించడానికి వైసీపీ నాయకులు కమిషన్ల కోసం కక్కుర్తి పడి హాస్పిటల్ నిర్మాణాన్ని పూర్తి చేయలేకపోయారు మళ్లీ మన ప్రభుత్వం వచ్చాక దాదాపు హాస్పిటల్ పూర్తి అయ్యే దిశలో ఉందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు తెలిపారు...చాగలమర్రి మండలంలో రెండు %MRC% బిల్డింగ్ లు రావడం జరిగిందని అలాగే చాగలమర్రి పట్టణంలో %BPHU% 60 లక్షలతో శాంక్షన్ అయిందని ప్రజల ఆరోగ్యానికి టిడిపి ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందని. హెల్త్ కేర్ సెంటర్లను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు తెలిపారు...లోకేష్ అన్న నేపాల్ లో చిక్కుకున్న తెలుగు ప్రజల కోసం ఎంతో కష్టపడి వారిని మన రాష్ట్రానికి తీసుకువచ్చారని. అదే వైసిపి ప్రభుత్వం అయితే వాళ్ల చావు వాళ్ళే చస్తారని వదిలేసారని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...
యూరియా కోసం రైతులు ఎవరు ఇబ్బంది పడొద్దు అని రైతులందరికీ సరైన టైంలోనే యూరి అందుతుందని. జగన్మోహన్ రెడ్డి ఏదో పిలుపునిచ్చారంటూ యూరియా లేదని వైసిపి నాయకులు ధర్నాలు చేయడం జరిగిందని రైతులందరికీ ఖచ్చితంగా సరైన టైంలోనే యూరియా అందుతుందని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...




# పంటల మార్పిడి విధానంపై రైతులకు అవగాహన సదస్సు...

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ మండలం కోట కందుకూరు గ్రామంలో శనివారం వినూత్న అగ్రోటెక్ ఎల్.ఎల్. పి సంస్థ అధికారుల ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో పంట మార్పిడి విధానంపై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. వినూత్న మార్కెట్ డెవలప్మెంట్ ఆఫీసర్ చిన్న ఓబయ్య మాట్లాడుతూ రైతులు ఒకే పంటను తిరిగి మళ్లీ మళ్లీ వేయడం ద్వారా పంటలు దిగుబడులు తగ్గిపోతాయన్నారు. పంట మార్పు విధానాన్ని రైతుల అవలంబించాలని ఓబయ సూచించారు. అలాగే సేంద్రియ ఎరువులు వాడడం వలన పొలాల్లో భూసారం పెరుగుతుందన్నారు.
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణ కోసం రైతులకు సేంద్రియ ఎరువులనే వినియోగించాలని రైతులకు సూచనలు చేస్తున్నాయన్నారు. అన్ని రకాల పంటలలో అత్యధిక దిగుబడుల కోసం
తమ కంపెనీ ద్వారా అన్ని రకాల ఉత్పత్తులను రైతులకు అందుబాటులో ఉంచుతున్నట్లు చిన్న ఓబయ్య వివరించారు.
ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, ఏ ఎస్ ఎం పట్నం మోహన్ కుమార్, అభివృద్ధి అధికారి చిన్న ఓబయ్య, సిబ్బంది, గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

# నాట్యవిద్వన్మణి" అవార్డును అందుకున్న ఎస్.వి మ్యూజిక్ అండ్ డాన్స్ కళాశాల ప్రిన్సిపల్

ఉదయం న్యూస్ తిరుపతి జిల్లా ప్రతినిధి




తిరుపతికి చెందిన రాయలసీమ రంగస్థలి సంస్థ వారి 35వ వార్షిక నృత్యోత్సవ కళోత్సవాలలో భాగంగా శ్రీకృష్ణదేవరాయ కళాదర్బార్ అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ నృత్యకారిణి టీటీడీ, ఎస్వీ మ్యూజిక్ అండ్ డాన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాఎ ఉమా ముద్దు బాలను "నాట్యవిద్వన్మణి" అనే బిరుదుతో సత్కరించారు.ఈ బిరుదును ప్రముఖ నృత్య గురువులు డాఎ స్వరాజ్యలక్ష్మి సత్కరించి ప్రశంసా పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు మాట్లాడుతూ డాఎ ఉమాముద్దు బాలచే నృత్య దర్శకత్వం వహించిన శ్రీనివాస కళ్యాణం, గోదా కళ్యాణం, అష్టలక్ష్మి వైభవం, వెంగమాంబ జీవిత గాథ కళాఖండాలో అద్భుతంగా ఉంటాయని కొనియాడారు. శ్రీవారి ఆశీస్సులతో మరిన్ని బిరుదులను పొందాలని కోరుకున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్, టిడిపి నాయకులు మబ్బు దేవా నారాయణరెడ్డి, రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ కార్యదర్శి కే ఎన్ రాజా, కార్యవర్గ సభ్యులు , సుబ్రహ్మణ్యం రెడ్డి , రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

ర్యాలీలో పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శంకర్రావు
రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి క్రాంతి కుమార్

గుంటూరు, ఉదయం న్యూస్, సెప్టెంబర్ 13 :




బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గుంటూరులో భారీ ర్యాలీ జరిగింది. పూలే విగ్రహం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి ఉన్నత అధికారులకు మెమొరండం సమర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శంకర్రావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి క్రాంతి కుమార్ మాట్లాడారు. కూటమి ప్రభుత్వం బీసీలకు ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానం అమలు చేయాలంటూ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. బీసీల కులగణణ చేపట్టిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ తరహాలో బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం అమలు చేయాలన్నారు. చట్టసభల్లో 33 శాతం స్థానిక సంస్థల్లో నామినేటెడ్ పదవుల్లో 34% బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని కోరారు. రాజధాని అమరావతిలో పూలే స్మృతి వనం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని, గతంలో కూటమి ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# పిడుగుపాటుకు ఇద్దరు మహిళా కూలీలు మృతి

ప్రతిపాడు, ఉదయం న్యూస్, సెప్టెంబర్ 13 :



గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ పెదనందిపాడు మండలం అన్నపర్రు గ్రామంలో శనివారం కురిసిన భారీ వర్ష ప్రభావానికి పిడుగుపాటుకు ఇద్దరు మహిళ కూలీలు మృతి చెందారు. అన్నపర్రుకు చెందిన తన్నీరు నాగమ్మ, దేవరపల్లి సామ్రాజ్యం కూలి పనులకు వెళ్లి వర్షం పడటంతో తిరిగి ఇంటికి వస్తుండగా కొప్పర్రుబి అన్నపర్రు రహదారిలో చాకలి చెరువు వద్ద పిడుగు పడడంతో అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటన స్థలానికి పోలీస్, రెవెన్యూ సిబ్బంది వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు. ఇరు కుటుంబాలలో విషాదఛాయలు నెలకొన్నాయి.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# తెలుగు ప్రజలకు అండగా మంత్రి నారా లోకేష్

## మంత్రి నారా లోకేష్ కృషితో నేపాల్ నుంచి స్వస్థలాలకు తెలుగు ప్రజలు

## డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణరెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

తెలుగు వారికి ఆపద అనే పదం వినబడితే చాలు నన్ను దాటి వారిని టచ్ చేయాలనే విధంగా ఆపదకే అడ్డుగా నిలిచారు నారా లోకేష్ నేపాల్ లో జరుగు తున్న మారణోమంలో తెలుగు వారు ఉన్నారని తెలియగానే ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయ కుండా స్పందించారని డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్య నారాయణ రెడ్డి అన్నారు శనివారం అయన బద్వేలు లో విలేకరుల సమావేశం లో మాట్లాడారు అనంతపురం పర్యటన ను రద్దు చేసుకుని, ఉదయాన్నే హుటాహుటిన సచివాలయానికి చేరుకున్నారు.రియల్ టైం గవర్నెన్స్ సెంటర్ వార్ రూమ్ ను కమాండ్ కంట్రోల్ రూమ్ గా మార్చి సహాయక చర్యలను వేగవంతం చేశారు. బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఎక్కడెక్కడ ఉన్నారో లొకేషన్ కోఆర్డినేట్లతో సహా మ్యాప్ సిద్ధం చేయించారు.లి ఢిల్లీ లోని ఏపీ భవన్ లో అత్యవసర హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం, చిక్కుకుపోయిన ప్రజలకు ఆహారం, నీరు, వసతి సదుపాయాలు కల్పించేలా చూశారు.మానవీయ స్పందన, తమ ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను లోకేష్ చాటి చెప్పారు.లి



కేంద్రం అండతో.. సమన్వయంతో ఈ ఆపదలో ఉన్న ఒక్కొక్కరినీ సురక్షితంగా రక్షించడానికి లోకేష్ పక్కా వ్యూహంతో ముందుకు కదిలారు.నేపాల్లో జరుగుతున్న అల్లర్లలో చిక్కుకున్న సుమారు 215 తెలుగు ప్రజలను సురక్షితంగా తిరిగి తీసుకురావడంలో లోకేష్ కీలక పాత్ర పోషించారు

**తెలుగువారికి అండగా...**

ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారికి ఎప్పుడు ఎక్కడ ఆపద వచ్చినా ఆదుకోవడంలో తెలుగుదేశం పార్టీ ముందుంటుందన్న విషయం నారా లోకేష్ ద్వారా మరోసారి స్పష్టమైంది.లి నేపాల్ లో తెలుగువారు చిక్కుకున్నారని తెలిసిన మరుక్షణమే అనంతపూర్ పర్యటన రద్దు చేసుకుని ఆగమేఘాల మీద అమరావతికి వచ్చి ఆఖరి ప్రయాణికుడి వరకు స్వస్థలాలకు తీసుకువచ్చే బాధ్యతలు తీసుకున్నారు.

కంబోడియా సైబర్ స్కామ్ (జూన్ 2025) కంబోడియా లో మోసపూరిత ఉద్యోగ ఆఫర్లతో చిక్కుకున్న మీసాల ఆది బాబు వంటి తెలుగు యువకులను రక్షించడంలో లోకేష్ కృషి చేశారు.లి నేపాల్ లో తెలుగువారు చిక్కుకుంటే జగన్ రెడ్డి నుంచి కనీస స్పందన లేదు. మానవతాధృక్పథంతో కూడా వ్యవహరించలేదు.లిగతంలో ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకుపోయిన తెలుగువారిని తీసుకురావడంలో, గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన వారిని స్వదేశానికి తీసుకురావడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలకపాత్ర పోషించారు.ఇప్పుడు నేపాల్ నుంచి తెలుగువారిని సురక్షితంగా తీసుకురావడం జరిగింది.అని డీసీసీబి చైర్మన్ సూర్య నారాయణ రెడ్డి అన్నారు



# బాపట్ల జిల్లా నూతన కలెక్టర్‌గా డా.వాసుదేవ వినోద్ కుమార్ బాధ్యతలు స్వీకరణ

**బాపట్ల, ఉదయం న్యూస్, సెప్టెంబర్ 13:**

బాపట్ల జిల్లా నూతన కలెక్టర్ గా డాక్టర్ వాసుదేవ వినోద్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తొలుత జిల్లా కలెక్టర్‌కు ఘన స్వాగతం పలికిన ఇంచార్జి జేసీ గంగాధర్ గౌడ్, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, ఆర్డీఓ పి.గ్లోరియా, ఇతర అధికారులు ఘన స్వాగతం పలికారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య కలెక్టర్ వినోద్ కుమార్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కలెక్టర్‌ను పలువురు జిల్లా అధికారులు మర్యాద పూర్వకంగా కలిశారు.

# స్వర్ణకారులకు నెలకు 10000/బి రూపాయలు స్వర్ణకార బరోసా ఇవ్వాలి.

**ఉదయ్ న్యూస్ వనపర్తి.**



నేషనలిస్ట్ జనశక్తి పార్టీ %చీజీూ% ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మరియు సౌత్ ఇండియా కోఆర్డినేటర్ కడియం సూరిబాబు డిమాండ్‌బంగారం ధరలు రోజు రోజుకు పెరిగి పోతూ ఆకాశాన్ని అంటున్న నేపథ్యంలో సామాన్య పేద స్వర్ణకారులు బంగారం పని లేకపోవడం వల్ల బ్రతకడానికి తీవ్ర ఇబ్బందులు. ఎదుర్కొంటున్నారని. ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని నేషనలిస్ట్ జనశక్తి పార్టీ %చీజీూ% ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మరియు సౌత్ ఇండియా కోఆర్డినేటర్ కడియం సూరిబాబు ఆందోళన వ్యక్తం చేసారు. భీమవరంలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ శక్తుల కబంధ హస్తాలలో స్వర్ణ వృత్తి చిక్కుకున్నదని పెద్ద పెద్ద కార్పొరేట్ జ్యుయలరీ సంస్థలు వచ్చి, సామాన్య పేద స్వర్ణకారులు వృత్తులు కోల్పోయారని అన్నారు. అనేక రకాల ప్రచారాలు, ప్రకటనలతోప్రజలని మభ్యపెట్టి లాభాలు ఆర్జిస్తున్నారని, మరోవైపు సాంప్రదాయ చేతివృత్తే జీవనాధారంగా బ్రతుకుతున్న స్వర్ణకారుల జీవితాలు మాత్రం పని లేక పూర్తిగా అంధకార మయం అయిపోయి, అత్మ హత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. గ్లోబలైజేషన్, షేర్ మార్కెట్ తదితర బూచీల పేరు చెప్పి విచ్చలవిడిగా, హద్దు, ఆపు లేకుండా బంగారం రేటు పెరిగిపోవడం చాలా దుర్మార్గమని, ఈ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని, ఆత్మహత్యలు నివారించి, పేద స్వర్ణకారుల కుటుంబాలు వీధిన పడకుండా ఆదుకోవాలని కోరారు. కనీసం నివాసం ఉంటున్న ఇళ్లకు అద్దె కూడా కట్టలేని పరిస్థితుల్లో, భార్యా పిల్లలకు కనీసం రెండు పుట్ల తిండి కూడా పెట్టలేని స్థితిలో ఉన్న ఆంధ్రప్రదేశ్, మరియు తెలంగాణా రాష్ట్రాల్లోని పేద స్వర్ణకార కుటుంబాలకు ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు వెంటనే స్పందించి, వారికి బ్రతకడానికి తక్షణం ఆర్థిక సహాయం అందించాలని, కనీసం కుటుంబానికి నెలకు 10,000/- రూపాయల చెప్పిన సహాయం అందించేలా “స్వర్ణకార బరోసా” కార్యక్రమం చేపట్టాలని ఆయన డిమాండ్ చేసారు. సాంప్రదాయ చేతివృత్తుల పరిరక్షణ మరియు వారి సమస్యల పరిష్కారం కోసం నేషనలిస్ట్ జనశక్తి పార్టీ ఎప్పుడూ కృషి చేస్తుందని, వారి పక్షాన పోరాటం చేస్తుందని కడియం సూరిబాబు ఆయన తెలియచేసారు. ఈలి కార్యక్రమంలో %చీజీూ% పార్టీ నాయకులు కోటేశ్వర రావు, రామలింగేశ్వర రావు, శ్రీమతి సత్తినేని సూర్యకుమారి, మాణిక్యాచారి, సత్య తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా బాణసంచాపై నిషేధం సుప్రీంకోర్టు కీలక నిర్ణయం

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**





కాలుష్యం కారణంగా కేవలం ఢిల్లీ దాని పరిసర ప్రాంతాల్లో మాత్రమే బాణసంచా కాల్చడంపై నిషేధం విధించారు.మరి దేశంలోని ఇతర నగరాల పరిస్థితి ఏంటి అని ప్రశ్నించిన సీజేఐ.కేవలం ఢిల్లీ వాసులకు మాత్రమే స్వచ్ఛమైన గాలి కావాలా, దేశంలోని మిగిలిన నగర ప్రజలకు అవసరం లేదా అని నిలదీసిన సీజేఐ.విచారణ సందర్భంగా తన వ్యక్తిగత అనుభవాన్ని గుర్తుచేసుకున్న సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి.గత శీతాకాలంలో అమృత్‌సర్‌లో ఉన్నప్పుడు, పంజాబ్‌లో వాయు కాలుష్యం ఢిల్లీ కంటే దారుణంగా ఉందన్న సీజేఐ.ఈ నెల 22వ తేదీకి విచారణ వాయిదా.

# బీ అర్ యస్ పార్టీ సీనియర్ నాయకుడికి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



వనపర్తి మండలం పెద్ద గూడెం గ్రామానికి చెందిన బీ అర్ యస్ పార్టీ సీనియర్ నాయకులు కీ “శే” భోగం వెంకటస్వామి సీనియర్ , ఆకస్మికంగా మరణించారు ఇట్టి విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూల మాల వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేసిన మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి . అదే గ్రామానికి చెందిన బీ అర్ యస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డే బాలస్వామి భార్య కీ “శే” వడ్డే లచ్చమ్మ శుక్రవారం రోజు. మరణించారు ఇట్టి విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి వెంట వనపర్తి మండల పార్టీ అధ్యక్షులు కే మాణిక్యం, దేగ మహేశ్వర్ రెడ్డి, చిట్యాల రాము, మాజీ సర్పంచ్ కొండన్న, లక్ష్మీకాంతరెడ్డి, తోక తిరుమలయ్య, అన్నమయ్య, శీను, చిరంజీవి, బి రాములు, బాలస్వామి, వంశీ, బాలకృష్ణ, వెంకటయ్య, ఏం రాములు, గ్రామ అధ్యక్షులు అశోక్, చోటు ,తదితరులు పాల్గొన్నారు.



# వనపర్తి జిల్లా వనపర్తి పట్టణంలోని 23వ వార్డులో వీధిలైట్లు బాగు చేయించిన ఉందే కోటి అంజి బీజేపీ పార్టీ ఇంచార్జ్.

**ఉదయం న్యూస్ వనపర్తి.**

వనపర్తి జిల్లా వనపర్తి పట్టణంలోని 23వ వార్డులో వీధిలైట్ల కింద పెరిగిన చెట్లను వాటి కొమ్మలను వీధిలైట్లకు అంతరాయం కలగకుండా ప్రజలకు ఇబ్బందులు గురికాకుండా వాటిని తొలగించి వీధిలైట్లు సక్రమంగా వెలగడానికి మున్సిపాలిటీ విద్యుత్ లైన్ మాన్ లతో మాట్లాడి తన సొంత ఖర్చుతో పిచ్చి మొక్కలను తొలగించి వార్డు ప్రజలకు ఎటువంటి అసహ్యం కలగకుండా తగు చర్యలు తీసుకున్న బిజెపి పార్టీ ఇంచార్జ్ ఉందే కోటి అంజికి 23 వ వార్డు కాలనీవాసులు, సంద వెంకటేష్ ,చంద్రశేఖర్, ఈశ్వర్ ,నవీన్, శీనన్న, బాలస్వామి ,హరికృష్ణ ,సువర్ణమ్మ, ,బాలస్వామి నాగరాజు ,రామస్వామి, కృతజ్ఞతలు తెలియజేశారు.

# సబ్ జైల్లో ఉన్న కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే బొల్లా ములాఖత్

**నరసరావుపేట, ఉదయం న్యూస్, సెప్టెంబర్ 13 :**



నరసరావుపేట సబ్ జైల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలను వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిఎసి మెంబర్, వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ములాఖాత్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైయస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై అన్యాయంగా 307 కేసులు నమోదు చేసి, కోర్టు ద్వారా రిమాండ్ విధించటం దారుణం అన్నారు. మా కార్యకర్తలకు అన్ని విధాలా అండగా ఉంటాం అని అన్నారు. శావల్యాపురం మండలం కారుమంచి గ్రామ వైయస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ధైర్యం చెప్పిన మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, పార్టీ శ్రేణులు ఏకతాటిపై నిలిచి తప్పుడు కేసులకు ప్రతిఘటనగా నిలవాలని పిలుపునిచ్చారు. వినుకొండ నియోజకవర్గంలో ప్రతిచోట టిడిపి అరాచక పాలన కొనసాగిస్తుందని త్వరలోనే ప్రజలు బుద్ధిచెప్పే రోజులు దగ్గర పడ్డాయని ఆయన వ్యాఖ్యానించారు. వైసీపీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్టీ తరఫున ఆయన భరోసా కల్పించారు.

# గుర్తుకొస్తున్నాయి.... గుర్తుకొస్తున్నాయి...

**25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు...**



**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీ రాఘవేంద్ర పబ్లిక్ స్కూల్లో 2000–2001 సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనం శనివారం నిర్వహించారు. ఇక్కడ విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు వివిధ స్థాయిలో ఉన్నవారు అందరూ హాజరయ్యారు. పూర్వ విద్యార్థులు ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. పాఠశాల కరస్పాండెంట్ ఎర్రం పాపిరెడ్డి, ప్రిన్సిపాల్ మాలతి ల ఆధ్వర్యంలో శ్రీ రాఘవేంద్ర స్వామి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాలతి మాట్లాడుతూ ... పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలను మరిచిపోకుండా ఇలా అందరూ కలిసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆనాడు తమ పాఠశాలలో క్రమశిక్షణతో కూడుకున్న విద్యను అభ్యసించిన విద్యార్థులందరూ ఈరోజు ఉన్నత స్థానాలలో ఉండడం ఎంతో గర్వకారణం అన్నారు. అజ్ఞానాంధకారాన్ని తొలగించి విజ్ఞానాన్ని ప్రసాదించిన గురువులను ఈరోజు అందరూ కలిసి సత్కరించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు ఎం. సౌజన్య, రజని, డాక్టర్ తనూజ, తదితర విద్యార్థులు గురువులను కొనియాడారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ మాలతి, వసంత లక్ష్మి,మహేశ్వర్ రెడ్డి, మునీర్ భాష, నరసింహారెడ్డి, లక్ష్మీపతి, వెంకటేశ్వర్లు, జనార్ధన్, భాస్కర్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ , బెంగళూరు, కర్నూల్, తదితర ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు సౌజన్య, డా. తనూజ, రజని, జమాల్ హుస్సేన్, హరికృష్ణ, నరసింహా చక్రవర్తి, ఆదినారాయణ, మహబూబ్ పీరా, సుబ్రమణ్యం, సురేష్, రఘుకార్తీక్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# లాంగ్వేజ్ పండిట్ల సమస్యలను పరిష్కరించాలి



**రాయచోటి ,సెప్టెంబర్ 13: (ఉదయం ప్రతినిధి)**

రాష్ట్రంలో చాలా సంవత్సరాలుగా డీ.ఈ.ఓ. పూల్ లో పనిచేస్తూ ఉపాధ్యాయ బదిలీలు జరిగిన ప్రతిసారి శాశ్వత స్థానాలు లేక ఇబ్బంది పడుతున్న లాంగ్వేజ్ పండిట్ల సమస్యకు ఒక శాశ్వత పరిష్కారం చూపాలని నోబెల్ టీచర్స్ అసోసియేషన్(ఎన్.టి.ఏ) రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం రాయచోటి పట్టణంలోని డైట్ పాఠశాలలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన లాంగ్వేజ్ పండిట్ లు కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండిత,పిఈటి వ్యవస్థ రద్దయి సుమారు 6 సంవత్సరాలు పూర్తయినప్పటికీ సరిపడా పాఠశాల సహాయకులు పోస్టులు లేని కారణంగా రాష్ట్రంలో చాలా మంది పండితులు డిఇఓ పూల్ లో పని చేస్తూ పదోన్నతికి నోచుకోక,శాశ్వత స్థానాలు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు.ఈ విషయంలో పండితులు కోర్టును ఆశ్రయించగా గౌరవ కోర్టు కూడా వారికి అనుకూలంగా తీర్పు ఇచ్చిన సందర్భంగా పండితుల ఇబ్బందులు పరిష్కరించే విధంగా ఒక శాశ్వత పరిష్కార దిశగా కృషి చేసి వారి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.వీలైనంత త్వరలో ప్రభుత్వం తోనూ,పాఠశాల విద్యాశాఖ అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కారం వచ్చేలా కృషి చేస్తామని తనను కలిసిన పండితులకు ఎన్.టి.ఏ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పండిత నాయకులు బి . శ్రీనివాస దేవేంద్ర,శ్రీనివాస . కిరణ్ కుమార్, తిరుపాలు నాయక్, మురళి, శృతి, లావణ్య, రొటీనాయక్,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు మద్దికేర శ్రీ విద్యా సాయి పాఠశాల విద్యార్థులు ఎంపిక

**విద్యార్థులను అభినందించిన కరస్పాండెంట్ వెంకట మాధవ్, ప్రిన్సిపల్ బాల సునీత.**

**మద్దికేర:ఉదయం న్యూస్:**



మండల కేంద్రమైన మద్దికేరలో గల శ్రీ విద్యా సాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి మినీ సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు.ఈనెల 14 ఆదివారం రోజున కర్నూలులోని గుడ్ షప్పర్డ్ పాఠశాలలో నిర్వహించు 17వ రాష్ట్రస్థాయి మినీ సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ పోటీలకు అండర్ 14 విభాగంలో విద్యాసాయి పాఠశాలకు చెందిన బి.వర్షిత,కే.సురేష్ లు ఎంపికైనట్లు పాఠశాల పిఈటి ఇస్మాయిల్ తెలియజేశారు.రాష్ట్రస్థాయి లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఈనెల 26 నుండి 29 వరకు హైదరాబాదు నందు జరిగే 17వ జాతీయస్థాయి మినీ హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొంటారని పిఈటి ఇస్మాయిల్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఆదివారం రోజున రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్న వర్షిత,సురేష్ లను పాఠశాల కరస్పాండెంట్ వెంకట మాధవ్,ప్రిన్సిపల్ బాల సునీత యాదవ్,పిఈటి ఇస్మాయిల్,పాఠశాల అధ్యాపకులు తదితరులు అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలలో సత్తా చాటి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని వారు విద్యార్థులకు తెలియజేశారు.

# పల్నాడు జిల్లాకు తొలి మహిళా కలెక్టర్‌గా కృతిక శుక్లా బాధ్యతల స్వీకరణ

**నరసరావుపేట, ఉదయం న్యూస్, సెప్టెంబర్ 13:**



పల్నాడు జిల్లా నూతన కలెక్టర్‌గా కృతిక శుక్లా శనివారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఆమె జిల్లాకు తొలి మహిళా కలెక్టర్‌గా నియమితులు అయ్యారు. ఈ సందర్భంగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కృతిక శుక్లాను కలిసి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే అరవిందబాబు మాట్లాడుతూ పల్నాడు జిల్లాకు మొదటి మహిళా కలెక్టర్‌గా కృతిక శుక్లా నియామకం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. ఉమ్మడి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు జిల్లాలోని అర్హులందరికీ ఎటువంటి ఆటంకం లేకుండా అందేలా చూడాలని కోరారు. అలాగే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతిక శుక్లా సానుకూలంగా స్పందిస్తూ, నిష్పక్షపాతంగా పని చేస్తూ జిల్లాను అభివృద్ధి మార్గంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని ఆమె అభిప్రాయ పడ్డారు. పల్నాడు జిల్లా అభివృద్ధికి కృతిక శుక్లా నాయకత్వం కీలకంగా మారనుందని, ఆమె నియామకం జిల్లా ప్రజల్లో సానుకూల అంచనాలను రేకెత్తిస్తోందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన పవన్ కళ్యాణ్

ఏపీ: అడవుల రక్షణ, అటవీ సంపద అక్రమ రవాణా వంటి కార్యకలాపాలను అరికట్టడంలో ఫారెస్ట్ శాఖ అధికారులు విశేష కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో వారు ప్రాణాలను సైతం కోల్పోతుంటారు. ఇలాంటి వారి త్యాగాలను స్మరించుకుంటూ ఏటా సెప్టెంబరు 11 తేదీన జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహిస్తుంటారు. ఈ అమరుల కుటుంబాల సంక్షేమం కోసం ఏపీ ప్రభుత్వం తాజాగా రూ. 5 కోట్ల నిధులు విడుదల చేసినట్టు డిప్యూటీ సీఎం పవన్ తెలిపారు.

విధి నిర్వహణ, అడవులు, అటవీ సంపదలను కాపాడే క్రమంలో ప్రాణాలు కోల్పోయిన ఫారెస్ట్ అధికారుల కుటుంబాల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్టు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు అటవీ అమరుల సంక్షేమ నిధికి రూ.5 కోట్లు జమచేసినట్టు ఏపీ అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ వెల్లడించారు. సెప్టెంబరు 11న జాతీయ అటవీ అమరుల సంస్మరణ దినం సందర్భంగా ఆయన ఈ మేరకు స్పందించారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు రూ. 5 కోట్లను సంక్షేమ నిధికి జమ చేశామని చెప్పారు. ఇందుకుగానూ ముఖ్యమంత్రి చంద్రబాబు



నాయడుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

'అడవులు, వన్యప్రాణులను రక్షించే క్రమంలో తమ ప్రాణాల ఫణంగా పెట్టినవారిని మనం ఎప్పుడూ గుర్తుంచుకోవాలి.. అటవీ అమరుల ధైర్య సాహసాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత.. వారి త్యాగం భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకం.. అటువంటి త్యాగమూర్తులకు జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నాను... గతంలో తాము ఇచ్చిన హామీ ప్రకారం అటవీ అమరుల కుటుంబాల సంక్షేమ నిధికి రూ. 5 కోట్లు కూటమి ప్రభుత్వం జమ చేసింది... ఈ విషయంలో సహకరించిన సీఎం నారా చంద్రబాబు నాయుడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను... ఫారెస్ట్ అధికారుల భద్రత కోసం ఆధునిక ఆయుధాలు, రక్షణ సామాగ్రి, సమాచార సౌకర్యాలు, వాహనాలను అందజేయడంతో పాటు క్లిష్ట పరిస్థితుల్లో స్వీయరక్షణ, అక్రమ కార్యకలాపాలను అడ్డుకోవడం, సవాళ్లను అధిగమించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నాం.. అడవులు మన జాతి సంపదని, వాటిని కాపాడుకోవడం మనందరి బాధ్యత' అని ఈ మేరకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.

ఏటా సెప్టెంబరు 11న జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం నిర్వహిస్తుంటారు. రాజస్థాన్‌లోని ఖేజర్లీ గ్రామంలో 1730 సెప్టెంబరు 11న చెట్లను రక్షించడానికి బిష్ణోయ్ సామాజిక వర్గం తమ ప్రాణాలను త్యాగం చేసింది. వీరి త్యాగాలను స్మరించుకుం టూ ఏటా సెప్టెంబరు 11న జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం జరుకుంటున్నాయి. మార్వార్ రాజ్యాన్ని పాలించే జోధ్‌పూర్ మహారాజు అభయ్ సింగ్ రాజమహల్ నిర్మించడానికి కలప అవసరం కావడంతో ఖేజర్లీ గ్రామ సమీపంలోని అడవిలో చెట్లను నరికేయాలని ఆయన అదేశించారు. దీనిని తీవ్రంగా వ్యతిరేకించిన బిష్ణోయ్‌లు.. రాజు ఆదేశాలను ధిక్కరించారు. ఆ కమ్యూనిటీకి చెందిన అమృతా దేవి అనే మహిళ, ఆమె ముగ్గురు కుమార్తెలు చెట్లను నరకకుండా కావలించుకుని అడ్డుకున్నారు. వారి సాహసానికి గ్రామస్థులు మద్దతు తెలపడంతో రాజ సైనికులు రెచ్చిపోయి మారణకాండ సాగించారు. ఇందులో 350 మందికిపైగా గ్రామస్థులు ప్రాణాలు కోల్పోయారు. చెట్లను రక్షించుకోవాలనే వారి త్యాగాలకు గుర్తుగా జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం ఏటా సెప్టెంబరు 11న దేశవ్యాప్తంగా నిర్వహించాలని నిర్ణయించారు.

## టీటీడీ పాలకమండలిలోకి కొత్తగా మరో సభ్యుడు..

టీటీడీ పాలకమండలిలో మరో సభ్యుడిగా నియమితుల య్యారు. జస్టిస్ హెచ్‌ఎల్ దత్తు స్థానంలో సుదర్శన్ వేణుని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. హెచ్‌ఎల్ దత్తును గతంలోనే టీటీడీ బోర్డ్ మెంబర్‌గా నియమించినా ఆయన పదవికి దూరంగా ఉన్నారు. ఆయన స్థానంలో వేణుకు అవకాశం ఇచ్చారు. వేణు గతంలో కూడా టీటీడీ సభ్యుడిగా పనిచేశారు. ఇప్పుడు మరోసారి ఆయనకు సభ్యుడిగా అవకాశం దక్కింది.

టీటీడీ పాలకమండలిలో మరో కొత్త సభ్యుడు చేరారు.. సుదర్శన్ వేణును టీటీడీ పాలకమండలి సభ్యుడిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వాస్తవానికి టీటీడీ బోర్డులో జస్టిస్ హెచ్‌ఎల్ దత్తును నియమించారు. ఆయన ఇప్పటి వరకు టీటీడీ పాలకమండలి సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేయలేదు, బాధ్యతలు తీసుకోలేదు. ఈ కారణంగా ఆయన స్థానంలో సుదర్శన్ వేణును టీటీడీ పాలకమండలి సభ్యుడిగా నియమించారు. అయితే సభ్యునికి (హెచ్‌ఎల్ దత్తు) మిగిలి ఉన్న పదవీకాలానికే సుదర్శన్ వేణు ఉంటారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

కర్ణాటకకు చెందిన జస్టిస్ హెచ్‌ఎల్ దత్తు పలు రాష్ట్రాల్లో హైకోర్టుల న్యాయమూర్తి, ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వహించారు.. 2014లో సీజేఐగా నియమితులయ్యారు. డిసెంబర్ 2, 2015న పదవీ విరమణ చేశారు. సీజేఐగా పనిచేసిన జస్టిస్ దత్తును టీటీడీ పాలకమండలి సభ్యుడిగా నియమించింది ఏపీ ప్రభుత్వం. కానీ ఆయన మాత్రం ఆ పదవిని స్వీకరించలేదు.. అప్పటి నుంచి ఆ పదవి ఖాళీగా ఉంది.. తాజాగా సుదర్శన్ వేణు ను నియమించారు. సుదర్శన్ వేణుది కూడా కర్ణాటక కాగా.. ఆయన ప్రముఖ పారిశ్రామికవేత్త. సుదర్శన్ వేణు గతంలో కూడా టీటీడీ పాలకమండలిలో సభ్యులుగా ఉన్నారు.



**శ్రీనివాస కళ్యాణాల పేరుతో మోసం**

విదేశాల్లో నకిలీ శ్రీనివాస కల్యాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని టీటీడీ హెచ్చరించింది. యూకేలోని శ్రీ అద్వైత సేవా సమితి అనే సంస్థ 2025 సెప్టెంబర్ 6న యూనైటెడ్ కింగ్డమ్లోని వద్ద శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాస కల్యాణ మహోత్సవం చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు వాట్సాప్ గ్రూపుల్లో ఆహ్వాన పత్రికను వైరల్ చేశారు. ఇలాంటి అనధికారిక కల్యాణాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసింది. శ్రీనివాస కళ్యాణ మహోత్సవం పేరుతో జరుగుతున్న మోసం బయటపడగా.. నుంచి అనుమతి లేదు. కూడా ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదు. కానీ ఆహ్వాన పత్రికలో లోగో వాడారు. దీనిపై ఫిర్యాదు రావడంతో విజిలెన్స్ శాఖకుఆదేశాలు జారీ చేసింది. ఆహ్వాన పత్రికలో ఉచితం అని రాశారు. కానీ ప్రత్యేక సేవల గురించి వివరాలు ఇవ్వలేదు. సేవా ఫీజుల పేరుతో డబ్బులు వసూలు చేసే అవకాశం ఉంది.

ఆహ్వాన పత్రికపై ఉన్న క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే అసలు విషయం బయటపడింది. భక్తుల రిజిస్ట్రేషన్ వివరాలతో పాటు సేవా ఫీజు ( 566 పౌండ్లు) వసూలు చేస్తున్నట్లు తెలిసింది. అంటే దాదాపు రూ.58,000 వసూలు చేస్తున్నారు. డబ్బులు వసూలు చేయడంతో పాటు కొన్ని వస్తువులు ఇస్తామని చెబుతున్నారు. కళ్యాణ లడ్డూ ప్రసాదం, వెండి లాకెట్, నవరత్న వేద వస్త్రం, అక్షింతలు, పసుపు, అమ్మవారి కుంకుమ, చీర, మంగళ్యం ధారం, జాకెట్టు, శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఫోటో ఫ్రేమ్ ఇస్తామని అంటున్నారు.

ఇది భక్తులను మోసం చేయడమేనని హెచ్చరిస్తున్నారు. ఇలా శ్రీనివాస కళ్యాణాల పేరుతో భక్తులను గందరగోళానికి గురిచేసే అనధికార కార్యక్రమాలపై అప్రమత్తంగా ఉండాలని భక్తులకు టీటీడీ సూచించింది. టీటీడీ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా శ్రీనివాస కల్యాణ మహోత్సవం జరిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఒకవేళ ఎవరైనా ఇలా నకిలీ కల్యాణోత్సవాల పేరుతో ప్రచారం చేస్తూ డబ్బులు కోరితే టిటిడి విజిలెన్స్ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

## తొలిసారి రైలొచ్చింది.. ఎన్నో ఏళ్ల కల నెరవేరింది

ప్రకాశం: జిల్లాలోనడికుడి – శ్రీకాళహస్తి రైల్వే లైన్ నిర్మాణంలో భాగంగా కనిగిరి సమీపంలోని యడవల్లికి గూడ్స్ రైలు చేరుకుంది. బిలాస్‌పూర్ నుండి వచ్చిన ఈ రైలు మార్గం నిర్మాణానికి అవసరమైన సామగ్రిని తీసుకువచ్చింది. డిసెంబర్ మొదటి వారంలో కనిగిరి వరకు రైళ్లు వస్తాయని అధికారులు తెలిపారు. దీంతో ఆ ప్రాంత ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారు. అక్కడ కొత్త రైల్వే స్టేషన్ సిద్ధమైంది, తొలిసారి రైలు పరుగులు తీసింది. మొదటిసారిగా వచ్చిన రైలుకు స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు.. మరో మూడు



నెలల్లో పూర్తిస్థాయిలో రైళ్లు తిరుగతాయనే ఆనందంలో ఉన్నారు. ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతంలో ప్రజలకు నడికుడి – శ్రీకాళహస్తి రైల్వే లైన్ రైలు మార్గం ఎన్నో ఏళ్ల కలగా మిగిలింది.. అయితే ఎట్టకేలకు ఆ మార్గంలో పనులు వేగవంతం కావడంతో రైలు కూతలు వినిపిస్తున్నాయి. కనిగిరి వరకు రైలు పట్టాలు, స్టేషన్ల నిర్మాణ పనులు ముగింపు దశకు వచ్చాయి.

ఛత్తీస్‌ఘడ్‌లోని బిలాస్‌పూర్ నుంచి ఓ గూడ్స్ రైలు కనిగిరి సమీపంలోని యడవల్లికి చేరుకుంది. నడికుడి – శ్రీకాళహస్తి రైల్వే లైన్ పనుల కోసం ఈ రైలు వచ్చింది. దీంతో స్థానిక ప్రజలు ఆనందంలో ఉన్నారు.. ఆ రైలుకు స్వాగతం పలికారు. ఈ రైలు బిలాస్‌పూర్ నుంచి 30 పెట్టెలతో వచ్చింది. నడికుడి శ్రీకాళహస్తి రైల్వే లైన్‌కు కావలసిన ట్రాక్‌లు, ఇతర సామాగ్రిని ఈ రైలులో తీసుకొచ్చారు. ఈ రైలు మార్గంలో భూసేకరణ సమస్యలు తీరడం, క్వారీ సమస్య పరిష్కారం కావడంతో రైలు మార్గం త్వరలో అందుబాటులోకి రానుంది. నడికుడి – శ్రీకాళహస్తి రైల్వే లైన్‌లో స్థల సేకరణకు సంబంధించిన పరిహారం రూ.7 కోట్లు చెల్లించడంతో సమస్యలు పరిష్కారం అయయ్యాయి. రైల్వే లైన్ పనులు ఊపందుకున్నాయి. ఈ ఏడాది డిసెంబర్ మొదటి వారంలో కనిగిరికి రైళ్లు వస్తాయని తహసీల్దార్ రవిశంకర్ అంటున్నారు. దీంతో కనిగిరి ప్రజల చిరకాల కోరిక నెరవేరనుంది.

కనిగిరి దగ్గరలోని శంకవరం దగ్గర ఈ రైలు మార్గంపై క్వారీ నిర్వాహకులు అభ్యంతరం తెలిపారు. ఈ క్రమంలో వంతెన నిర్మాణం ఆగిపోయింది. దీంతో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ఆర్డీవో జి.కేశవర్ధన్‌రెడ్డి క్వారీల నిర్వాహకులతో చర్చలు జరిపారు, వారితో సమస్యలపై మాట్లాడారు. సమస్యను పరిష్కరించడంతో వంతెన నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోయాయి. యడవల్లి, పోలవరం రైలు నిలయాలతో పాటు వంతెనల నిర్మాణాలు పూర్తయ్యాయి. ఈ ఏడాది డిసెంబరు నాటికి కనిగిరికి రైళ్లు వస్తాయని రైల్వేశాఖ అధికారులు కూడా చెబుతున్నారు.

ప్రకాశం జిల్లాలోని దర్శి, పొదిలి వరకు రైల్వే మార్గం పనులు దాదాపుగా పూర్తయ్యాయి.. ఇప్పటికే ట్రయల్ రన్ కూడా నిర్వహించారు. మిగిలిన పనుల్ని కూడా ఈ ఒకటి, రెండు నెలల్లో పూర్తి చేస్తామంటున్నారు అధికారులు. కనిగిరి వైపు పనులు జరుగుతున్నాయి.. యడవల్లి రైల్వే స్టేషన్‌కు సంబంధించిన పనులు ముగింపు దశకు వచ్చాయి. ఈ రైలు మార్గంలో నడికుడి నుంచి కనిగిరి వరకు దాదాపు 145 కిలో మీటర్ల మేర రైల్వే ట్రాక్ నిర్మాణ పనులు కూడా చివరి దశకు చేరుకున్నాయి. యడవల్లి రైల్వే స్టేషన్‌లో టికెట్ కౌంటర్, అధికారుల గెస్ట్ హౌస్‌లు, సిగ్నల్ కార్యాలయం, ప్రయాణికులు కూర్చోడానికి బల్లలు, తాగునీటితో వంటి వసతుల పనులు జరుగుతున్నాయి. అటు పామూరు మండలం రావిగుంటపల్లి వరకు ట్రాక్ సిద్ధమైందని చెబుతున్నారు.

## యూరియా బదులు దీన్ని దర్జాగా వాడుకోవచ్చు..

ఏపీ: యూరియా కొరత వేడి రాజుకుంటున్న వేళ, ప్రభుత్వం రైతులకు నానో యూరియాను అందుబాటులోకి తెచ్చింది. దీని ద్వారా యూరియా బస్తాల మోత ఇక ఉండదు. కేవలం అర లీటరు నానో యూరియాతోనే ఎకరానికి సరిపోతుంది. దీని వాడకంపై వ్యవసాయ శాఖ రైతులకు అవగాహన కల్పిస్తోంది. గతేడాది కంటే ఈ ఏడాది నానో యూరియా వాడకం పెరిగింది. ప్రభుత్వం యూరియా కొరత లేదంటే.. ప్రతిపక్షాలు మాత్రం రైతులకు సకాలంలో యూరియా అందడం లేదని చెబుతున్నాయి. అయితే రైతులు ఇకపై



యూరియా కోసం ఎదురు చూడకుండా, షాపుల దగ్గర గంటల తరబడి నిలబడకుండా సరికొత్త ఆలోచన చేసింది ప్రభుత్వం. రైతులకు యూరియా కష్టాల నుంచి బయటపడేసేందుకు నానో యూరియా అందుబాటులోకి వచ్చింది. యూరియా బస్తాలను మోసుకెళ్లే పనిలేకుండా.. జస్ట్ అర లీటరు నానో యూరియా వాడితే సరిపోతుంది అంటున్నారు. కేవలం రూ.225కు కొనుగోలు చేయొద్దు.. ఇది పంటలకు పోషకాలను అందిస్తుంది. వరి, పత్తి వంటి పంటలపై నానో యూరియా పిచికారి చేయొచ్చంటున్నారు. రాష్ట్రంలో రైతులకు అవగాహన కల్పిస్తుండటంతో నానో యూరియా వాడకం బాగా పెరిగింది. నానో యూరియా వాడకం రైతులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందంటున్నారు. ఇది పైరుకు పోషకాలను అందిస్తుంది.. రైతులు దీనిని ఉపయోగించి మంచి దిగుబడి పొందవచ్చు.

తెలుగు రాష్ట్రాల్లో రైతులు యూరియా వాడకం విషయంలో ఇంకా పాత పద్ధతినే ఫాలో అవుతున్నారు.. నానో యూరియాతో ఉపయోగం ఉన్నా సరే ఆ దిశగా ఆలోచన చేయడం లేదు. వ్యవసాయానికి సంబంధించి శాస్త్రవేత్తలు యూరియాకు బదులుగా నానో యూరియా వాడమని సూచిస్తున్నారు. సాధారణ యూరియా బస్తాలో ఉండే పోషకాలు, అర లీటరు నానో యూరియాలో ఉంటాయంటున్నారు. యూరియా గుళికల రూపంలో ఉంటే.. నానో యూరియా ద్రవ రూపంలో ఉంటుంది. సాధారణంగా రైతులు ఉపయోగించే యూరియాలో కణాల పరిమాణం 2.8-4 మిల్లీ మైక్రాన్లు ఉంటే.. అందులో మొక్కకు 30 శాతం వరకు మాత్రమే చేరుతుంది. మిగిలిన యూరియా వృథానే (నీటిలో, భూమిలో కలిసి కాలుష్యం చేస్తుంది) అంటున్నారు.

అదే నానో యూరియా కణాల పరిమాణం 32 నానో మైక్రాన్లు ఉంటుంది.. ఏకంగా 80 శాతం పైగా మొక్కకు చేరుతుంది అంటున్నారు.. నానో యూరియా వల్ల వృథా ఉండదు, కాలుష్యం కూడా తగ్గుతుందంటున్నారు. రైతులు ఉపయోగిస్తున్న సాధారణ యూరియా వేర్ల ద్వారా మొక్కకు అందడానికి ఆలస్యం అవుతుంది. నానో యూరియా జస్ట్ అలా మొక్కల ఆకులపై పిచికారి చేయగానే నేరుగా పత్రహరితానికి చేరి వెంటనే ప్రభావం చూపిస్తుంది అంటున్నారు శాస్త్రవేత్తలు. ఒక్క ఎకరాకి జస్ట్ అర లీటర్ నానో యూరియా చాలు.. దీన్ని లీటర్‌కు 4 ఎంఎల్ చొప్పున 120 లీటర్ల నీటిలో కలపాలని సూచిస్తున్నారు. దీనిని డ్రోన్ ద్వారా అయితే కనుక ఎకరానికి 350-400 ఎంఎల్ సరిపోతుంది.

యూరియా బస్తా (45 నుంచి 50 కిలోలు) ధర రూ.266 ఉండగా.. వ్యాపారులు రూ.100 అదనంగా వసూల చేస్తే మొత్తం రూ.366 పడుతుంది. రవాణా ఖర్చు నుంచి పొలంలో చల్లేందుకు కలిపి బస్తాకు మొత్తం ఖర్చు రూ.700 వరకు అవుతుంది. దీని బదులుగా నానో యూరియా అర లీటర్ రూ.225కే వస్తుంది.. బస్తాలు మోయాల్సిన పని కూడా లేదు. తక్కువ ఖర్చులోనే నాన యూరియాను ఉపయోగించొచ్చు. రైతులు ఉపయోగించే యూరియా గుళికల వల్ల మొక్కలు పచ్చగా అవుతాయి.. నానో యూరియా ఉపయోగిస్తే మొక్కలు పచ్చగా రావు. ఈ అపోహ వల్లే చాలామంది రైతులు నానో యూరియా ఉపయోగించడం లేదని శాస్త్రవేత్తలు అంటున్నారు. నానో యూరియాను పూత, గింజ దశలో పిచికారీ చేస్తే మంచి ఫలితాలు ఉంటాయంటున్నారు. నానో యూరియా, నానో జింక్ కూడా పిచికారీ చేసుకోవచ్చు అంటున్నారు. ఈ క్రమంలో వ్యవసాయశాఖ ద్వారా నానో యూరియా వాడకంపై రైతుల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. అయితే గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది నానో యూరియా వాడకం పెరిగిందంటున్నారు.

## ఇకపై రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగుతాయి..

ఏపీ: రైలు ప్రయాణికులకు ముఖ్యమైన గమనిక.. ఆ రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఇకపై మరో స్టేషన్‌లో ఆగనున్నాయి. ఈ మేరకు కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ కీలక ప్రకటన చేశారు. త్వరలో అత్తిలి రైల్వే స్టేషన్‌లో రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగుతాయని చెప్పారు. కరోనా తరువాత ఆగిన రైళ్లను తిరిగి ఆపేందుకు (హాల్ట్) రైల్వే అధికారులతో మాట్లాడగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపారు. అత్తిలిలో పూరీ-తిరుపతి, కాకినాడ-చెన్నై సర్కార్ ఎక్స్‌ప్రెస్‌లు ఆగుతాయన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నట్లు చెప్పారు. స్థానికులు రైళ్లు ఆగడం లేదని చెప్పడంతో వెంటనే స్పందించి రైల్వే అధికారులకు విజ్ఞప్తి చేయగా అంగీకారం తెలిపారన్నారు. ఈ మేరకు ఒకటి రెండు రోజుల్లో దీనికి సంబంధించిన ఉత్తర్వులు వస్తాయన్నారు. 'అత్తిలి రైల్వే స్టేషన్‌లో ఎక్స్ప్రెస్ రైళ్లకు హాల్ట్ ఇవ్వాలని స్థానికులు కోరిన అభ్యర్థనను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, రెండు ఎక్స్ప్రెస్ రైళ్లు అత్తిలిలో ఆగేలా అనుమతులు సాధించటం ఆనందంగా ఉంది. గత ఎన్నికల ప్రచారంలో అత్తిలి ప్రజలకు ఇచ్చిన హామీ నెరవేర్చాను , త్వరలోనే మరికొన్ని ఎక్స్ప్రెస్ రైళ్లు కూడా ఇక్కడ నిలిచేలా చర్యలు తీసుకుంటాను. పూరి – తిరుపతి ఎక్స్‌ప్రెస్ రైలు (17479/17481) ఉదయం 9.53.. తిరుపతి – పూరి ఎక్స్‌ప్రెస్ రైలు (17480/17482) రాత్రి 20.33.. చెంగల్‌పట్టు – కాకినాడ ఎక్స్‌ప్రెస్ రైలు (17643) ఉదయం 4.33.. కాకినాడ – చెంగల్‌పట్టు ఎక్స్‌ప్రెస్ రైలు (17644) సాయంత్రం 16.33 గంటలకు అత్తిలి స్టేషన్‌లో ఆగుతాయి' అని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ ట్వీట్ చేశారు. మరోవైపు చెన్నై-విజయవాడ మధ్య నడుస్తున్న వందేభారత్ రైలు నరసాపురం వరకు పొడిగిస్తున్నట్లు కేంద్రమంత్రి తెలిపారు. త్వరలో అధికారిక ప్రకటన వస్తుందని.



## తురుకపాలెం మిస్టరీ మరణాలకు, ఆర్ఎంపీ క్లినిక్‌కు ఏంటి సంబంధం?

గుంటూరు: జిల్లా తురకపాలెంలో గత నాలుగు నెలలుగా అంతుబట్టని వ్యాధితో పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు. దీంతో రాష్ట్ర, జాతీయస్థాయి వైద్య బృందాలు అక్కడ శిబిరాలను ఏర్పాటుచేసి, పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాయి. అక్కడి మట్టి నమూనాలు సేకరించారు. ఎయిమ్స్ బృందం వైద్యులు పర్యటించి రక్త నమూనాలు తీసుకుని, పరీక్షలకు పంపారు. ఈ క్రమంలో గురువారం కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ గ్రామంలోని ఓ ఆర్ఎంపీ నడుపుతోన్న క్లినిక్‌ను అధికారులు సీజ్ చేశారు. ప్రస్తుతం జాతీయస్థాయిలో ఈ మరణాలపై చర్చ జరుగుతోంది. ఒకరి తర్వాత ఒకరు ఇలా రెండు నెలల్లోనే దాదాపు 30 మంది మృత్యువాతపడటంతో అధికారులు సీరియస్‌గా తీసుకున్నారు. ఇప్పటికే ఎయిమ్స్ వైద్య బృందాలు కూడా ఆ గ్రామంలో పర్యటించి, రక్తనమూనాలను సేకరించి పరీక్షించాయి. వాటి ఫలితాలు ఆధారంగా బాధితులకు చికిత్స అందజేస్తున్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ కూడా గ్రామంలో పర్యటించి, పరిస్థితిని పర్యవేక్షించారు. ఇక, గుంటూరు జనరల్ హాస్పిటల్‌లోనూ వీరికోసం ప్రత్యేక వార్డును ఏర్పాటుచేశారు. ఏపీ ప్రభుత్వం ఆరోగ్య అత్యవసర పరిస్థితిని కూడా ప్రకటించింది. గురువారం కీలక పరిణామం చోటుచేసుకుంది. భయానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయిన తురకపాలెంలో గ్రామంలోని ఓ ఆర్ఎంపీ నడుపుతోన్న క్లినిక్‌ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయలక్ష్మి సీజ్ చేశారు. మృతుల్లో కొందరు ఆర్ఎంపీ వద్దే తొలుత చికిత్స పొందినట్లు గుర్తించారు. అధిక మోతాదులో యాంటీబయాటిక్స్‌ను బాధితులకు ఆర్ఎంపీ ఇచ్చినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. అంతేకాదు, ఎక్కువగా సెలైన్ల వాడకం కూడా ఇన్‌ఫెక్షన్‌కు కారణమని భావిస్తున్న అధికారులు.. ఆర్ఎంపీ క్లినిక్‌ను సీజ్ చేసినట్టు వెల్లడించారు. అయితే, ఈ స్థానికులు మాత్రం ఆ ఆర్ఎంపీ వైద్యంపై విశ్వాసం వ్యక్తం చేయడం గమనార్హం. గత పదేళ్లుగా అతడు తమకు వైద్యం చేస్తున్నాడని, ఎప్పుడూ ఏం కాలేదని చెబుతున్నారు. తమ పిల్లలకు జ్వరం వచ్చినా ఆయన దగ్గరకే వెళ్తామని, చుట్టుపక్కల పది గ్రామాల్లో అతడు వైద్యం చేస్తున్నాడని అంటున్నారు.

దాదాపు మూడు వేల జనాభా ఉన్న పల్నాడు జిల్లా తురకపాలెం గ్రామంలో గత ఐదు నెలల్లోనే 28 మంది చనిపోయినట్టు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఇటీవల వెల్లడించారు. జులై, ఆగస్టులోనే 20 మంది వరకు మరణించారు. పలువురు అతి ప్రమాదకరమైన 'మెలియాయిడోసిస్' అనే ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్నట్టు తెలుస్తోంది. గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న ఆరుగురిలో ఒకరికి 'మెలియాయిడోసిస్' పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. కానీ, మెలిన్ అనే బ్యాక్టీరియా వల్లే ఈ మరణాలు చోటుచేసుకుంటున్నాయని అధికారులు చెబుతున్నారు. గ్రామంలో వైద్య శిబిరం కొనసాగుతుండగా.. గ్రామస్థులకు స్వయంగా ప్రభుత్వమే ఆహారం, తాగునీరు అందజేస్తోంది. అటు, పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టారు. వీధులు, పరిసరాలతో పాటు 68 నీటి ట్యాంకులను శుభ్రపరిచారు. తురకపాలెంలో పరిస్థితి అదుపులోకి వచ్చిందని జీజీహెచ్ వైద్యులు తెలిపారు. మెలియాయిడోసిస్ లక్షణాలతో ఆసుపత్రి చేరిన ఇద్దరు కోలుకోవటంతో వారిని డిశ్చార్జ్ చేశామని చెప్పారు. మరికొందరు అనుమానితుల నివేదికలు రావాల్సి ఉందని పేర్కొన్నారు. అటు, ఎన్‌సీడీఏ ఆధ్వర్యంలోని వైద్య నిపుణుల బృందం కూడా గ్రామంలో పర్యటించి, గ్రామస్థులు ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసింది.

## గోదావరిపై కొత్తగా 2 వరుసల బ్రిడ్జి..

కోనసీమ: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి లంకవాసుల కష్టాలు తీర్చే పనిలో ఉంది. వర్షాకాలం, గోదావరికి వరదలు వచ్చిన సమయంలో ఇబ్బందుల్ని గమనించి బ్రిడ్జిల నిర్మాణంపై ఫోకస్ పెట్టింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో లంక గ్రామాలు చాలానే ఉన్నాయి.. ఎన్నో ఏళ్లుగా వరదల సమయంలో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఒక్కమాటల చెప్పాలంటే బయట ప్రపంచంతో సంబంధాలు తెగిపోతాయి. అందుకే ఏపీ ప్రభుత్వం గోదావరిపై బ్రిడ్జి నిర్మాణాన్ని వేగవంతం చేసింది. గతంలో ఆగిపోయిన పనులు మళ్లీ పట్టాలెక్కాయి. ఈ రెండు బ్రిడ్జిలను పి.గన్నవరం మండలం జి.పెదపూడి లంక దగ్గర వశిష్ట గోదావరిపై నిర్మిస్తున్నారు. ఈ ఈ వంతెన నిర్మాణం కోసం రూ.71.43 కోట్లు ఖర్చు చేస్తున్నారు. జిల్లాలోని పి గన్నవరం సమీపంలో బూరుగులంక, అరిగెలవారి పేట, ఉడుముడి సహా గ్రామాలు ఉన్నాయి. గోదావరికి వరదలు వస్తే ఈ గ్రామాల్లో ప్రజలకు కష్టాలు మొదలవుతాయి. గత నెలలో భారీ వర్షాలు కురవడంతో పి.గన్నవరం, ఆలమూరు, అయినవిల్లి మండలాల్లోని లంక గ్రామాల ప్రజలు ఇబ్బందిపడ్డారు. ఇటీవల వర్షాలకు మూలస్థానం, తోకలంక మధ్య నిర్మించిన కాజ్‌వే వరద దెబ్బకు కొట్టుకుపోయింది. దీంతో ప్రజలు పడవల్లో రాకపోకలు సాగించారు. అందుకే 2018లోనే అప్పటి టీడీపీ ప్రభుత్వం బ్రిడ్జి నిర్మించేందుకు అనుమతించింది. ఆ తర్వాత ప్రభుత్వం మారడంతో పనులు ఆలస్యం అయ్యాయి.. 2023లో కాంట్రాక్టర్, టెండరు ఖరారై పనులు మొదలు పెట్టినా బకాయిలు పెండింగ్ పెట్టడంతో పనిలో నిలిచిపోయాయి. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పనులపై ఫోకస్ పెట్టారు. మొత్తం ఈ బ్రిడ్జి నిర్మాణంలో దాదాపు రూ. 30 కోట్ల పనులు చేపట్టగా.. 40 శాతం వరకు పనులు పూర్తి చేశారు. వారం క్రితం పెండింగ్ ఉన్న డబ్బుల్ని కాంట్రాక్ట్ సంస్థకు చెల్లించారు. ఈ మేరకు మొదటి బిల్లుగా రూ. 21 కోట్లు చెల్లించింది. ఈ క్రమంలో పనులు మళ్లీ వేగవంతం కాగా.. 2027 మార్చి నాటికి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆ దిశగా పనుల్లో స్పీడ్ పెంచారు. ఈ బ్రిడ్జికి సంబంధించి మొత్తం 11 పునాదులు ఉంటే.

## చాయ్ దర్బార్ టీ పాయింట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి



**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

ఎమ్మిగనూరు పట్టణంలోని మంత్రాలయం రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన చాయ్ దర్బార్ టీ పాయింట్ ను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి గారి చేతులు మీదుగా శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా వ్యాపార రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. అలాగే మరికొందరికి ఉపాధి కల్పించాలని , యువత యొక్క స్వయం ఉపాధి ద్వారా దేశాభివృద్ధి తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, పార్టీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు భంగం కలిగించే రౌడీషీటర్

**బండి శ్రీకాంత్ పై పీడి యాక్ట్ అమలు.?**

**జగిత్యాల ప్రతినిధి, ఉదయం న్యూస్**

నిందితునికి కరీంనగర్ జైల్లో పీడి ఉత్తర్వులు అందజేత హత్య, హత్యయత్నాలు, దోపిడీలు, బెదిరింపులు సహా 20 కేసుల్లో నిందితుడిగా బండి శ్రీకాంత్,

శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై పిడి యాక్ట్ అమలు చేస్తాం: జిల్లా ఎస్పి అశోక్ కుమార్.

జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యానగర్ కు చెందిన బండి అండ్, తరాల శ్రీకాంత్ అనే వ్యక్తి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ తరచు ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తూ, సామాన్య ప్రజా జీవనానికి భంగం కలిగిస్తూ ఉంటే గతంలో శ్రీకాంత్ పై రౌడి షీట్ ఓపెన్ చేసి పలు మార్లు కౌన్సెలింగ్ నిర్వహించిన శ్రీకాంత్ ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాకపోవడంతో శాంతి భద్రతలకు తరుచూ విఘాతం కలిగించేలా వ్యవహరిస్తున్నందున పీడి ఆక్ట్ నమోదు చేసి ఉత్తర్వుల కాపీని నిందితునికి కరీంనగర్ జైల్లో అందజేసి చర్లపల్లి జైలుకు తరలించడం జరిగిందని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు తెలిపారు.




తెలంగాణా నియంత్రణ చట్టం ప్రకారం నేరాలకు పాల్పడే వారిని నేరస్తుని గా నిర్ధారించి, ఇతని బారి నుండి ప్రజలను రక్షించాలన్న ఉద్దేశ్యంతో జిల్లా కలెక్టర్ గారి ఉత్తర్వుల ప్రకారం పి.డి.యాక్ట్ పెట్టడం జరిగింది. ఇట్టి నిందితునిపై గతంలో హత్య ,పలు హత్యయత్నం లు ,దొంగతనాలు,బెదిరింపులకు పాల్పడిన

20 కేసులు నమోదు కావడం జరిగింది.

ఈ సందర్భం గా ఎస్పి మాట్లాడుతూ. సామాన్య ప్రజల భద్రత కోసం నేరప్రవర్తన కలిగిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటాము. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పై పీడీ యాక్ట్ తో పాటు, అవసరమైతే నగర బహిష్కరణ (%Externment Orders%) కూడా అమలు చేస్తాము. జిల్లా వ్యాప్తంగా ఉన్న రౌడీషీటర్లను నిరంతరం పర్యవేక్షిస్తూ, పునరావృత నేరాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ కృషి నిరంతరం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ పీడీ యాక్ట్ ను అమలు చేయడంలో కీలక పాత్ర పోషించిన డిఎస్పి రఘు చంధర్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ లను జిల్లా ఎస్పీ గారు అభినందించడం జరిగింది.

## బీవీ. మోహన్ రెడ్డి గారి జ్ఞాపకార్థంగా తోపుడు బండి అందజేత

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిది**



. ఎమ్మిగనూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ రోడ్డు సైడ్ పండ్ల వ్యాపారం చేసే సుభద్రమ్మకు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి గారు తండ్రి మాజీ మంత్రి బీవీ. మోహన్ రెడ్డి గారికి జ్ఞాపకార్థంగా జీవన ఉపాధి కొరకు తోపుడు బండి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం బీవీ కుటుంబం ఎల్లప్పుడు కృషి చేస్తామని తెలిపారు. పట్టణంలో వీధి వ్యాపారం చేసుకునే వారు ప్రశాంతంగా చేసుకోవాలని, ఎవరైనా ఇబ్బందులు పెడితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిరు వ్యాపారులకు రుణాలు ఇచ్చి వారి ఆర్థికంగా ఆదుకుంటుందన్నారు. ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, పార్టీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో జిల్లాను అభివృద్ధి చేద్దాం

**జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**





**కర్నూలు, సెప్టెంబర్ 13:**

సమిష్టి కృషితో జిల్లాను అభివృద్ధి చేద్దాం అని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి జిల్లా అధికారులతో పేర్కొన్నారు..శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు కలెక్టర్ గా ఫస్ట్ పోస్టింగ్ అని తెలిపారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు అధికారులందరూ సహకరించాలని కలెక్టర్ కోరారు...కలెక్టర్ లుగా నియమితులైన వారందరితో ముఖ్యమంత్రి మాట్లాడారని, జిల్లాలను అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చి దిద్దాలని ఆదేశించారన్నారు. ఆ మేరకు ప్రభుత్వ ప్రాధాన్యతలపై ప్రత్యేక దృష్టి సారించి, అధికారులు పనిచేయాలని సూచించారు.. ప్రజలకు మేలు జరిగే విధంగా, సంక్షేమాన్ని అందించే విధంగా,అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కోర్టు కేసులు, ఆర్టీఐ అంశాల్లో అలసత్వం వహించకుండా వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు..పనుల్లో వేగం ముఖ్యం అని కలెక్టర్ స్పష్టం చేశారు. వివిధ శాఖల మధ్య సమన్వయం అవసరం అని, ప్రజల సంక్షేమం కోసం సమష్టిగా పని చేద్దామన్నారు. సానుకూల దృక్పథంతో, సంతోషకర వాతావరణంలో, స్మార్ట్ గా పని చేద్దామని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా అధికారులు పరిచయం చేసుకుని, పుష్పగుచ్ఛాలు అందించి కలెక్టర్ కు అభినందనలు తెలిపారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, డి ఆర్ ఓ సి. వెంకట నారాయణమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించే విధానాలపై తిరుమల కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు

**నరసరావుపేట, ఉదయం న్యూస్, సెప్టెంబర్ 13 :**






నర్సరావుపేట తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో డా. శనక్కాయల రాజుకుమారి మరియు డా. శనక్కాయల ఉమాశంకర్ ల ఆధ్వర్యంలో మహిళల మెనిస్టయిల్ సైకిల్, పి సి ఓ పి, పి సి ఓ ఎస్, పి సి ఓ డి మరియు బ్రెస్ట్ క్యాన్సర్ లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. రాజకుమారి మినిస్ట్రయిల్ సైకిల్ సమయంలో మహిళలు తీసుకోవలసిన జాగ్రత్తలు, పరిశుభ్రత, ఆహారపు అలవాట్లు ప్రాముఖ్యత, పి సి ఓ ఓ ఎల్, పి ఈ ఓ ఎస్, సమస్యల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, అలాగే బ్రెస్ట్ కాన్సర్ ను ముందుగా గుర్తించే మార్గాలు మరియు జాగ్రత్తలు గురించి వివరించారు. విద్యార్థినులకు ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించే విధానాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల ఇంజ నీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్డా. నారాయణ, కళాశాల యాజమాన్యం, విధ్యార్ధినులు మరియు అహల్య హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండ్ట్ రావెల సత్యనారాయణ, డా. రాజకుమారి మరియు డా. ఉమాశంకర్ లను అభినందించారు.

## ప్రజా ప్రతినిధులు, జిల్లా ప్రజల సహకారంతో కర్నూలు జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా

**కర్నూలు జిల్లా కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన డా.ఏ.సిరి**

**కర్నూలు, సెప్టెంబర్ 13:-**



ప్రజా ప్రతినిధులు, జిల్లా ప్రజల సహకారంతో కర్నూలు జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు.సెకండరీ హెల్త్ డైరెక్టర్ గా పనిచేస్తూ కర్నూలు జిల్లా కలెక్టర్ గా నియమితులైన డా.ఏ.సిరి శనివారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో కర్నూలు జిల్లా కలెక్టర్ గా పదవీ బాధ్యతలను స్వీకరించారు. అనంతరం మత పెద్దలు సర్వమత ప్రార్థనలు నిర్వహించి జిల్లా కలెక్టర్ కు ఆశీస్సులు అందచేశారు..బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రధానంగా ప్రభుత్వ ప్రాధాన్యతలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, అలాగే కర్నూలు నగరాన్ని స్మార్ట్ సిటీ గా తీర్చిదిద్దడం, జిల్లాలో త్రాగునీటి సమస్య ల పరిష్కారం, భూగర్భ జలాల పెంపు అంశాలపై కూడా దృష్టి పెడతామన్నారు.. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్ ద్వారా జిల్లాలో పారిశ్రామికాభివృద్ధి చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, తద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన కు కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. అలాగే విద్యా రంగం అభివృద్ధి, ముఖ్యముగా గ్రామీణ ప్రాంతంలో విద్యా రంగాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం పై కూడా దృష్టి పెడతామని, ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మరమ్మతు పనులు ఏమైనా ఉంటే, వాటిని చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు... పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యతతో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.. రెవెన్యూ కు సంబంధించిన భూ సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు మేలు జరిగేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు..తదనంతరం నూతన కలెక్టర్ కు జాయింట్ కలెక్టర్

డా. బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా అధికారులు, తదితరులు పుష్పగుచ్చాలతో జిల్లా కలెక్టర్ కు అభినందనలు తెలిపారు....

## రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు, అకాడమిక్ క్రీడాకారులు



**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

ఆళ్లగడ్డ శ్రీ సోమల రమణారెడ్డి అకాడమీ , క్రీడాకారులు, రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ (అండర్ 12 ) హ్యాండ్ బాల్ పోటీలకు ,, నంద్యాల జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు అని ఈనెల 14 వ తేదీ నుండి 17వ తేదీ వరకు కర్నూలు గుడ్ షెఫర్డ్ స్కూల్ లో జరిగే ఎటువంటి రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని ఆర్ఆర్ అకాడమీ కోచ్ సుబ్బారాయుడు తెలిపారు ,, ఎంపికైన క్రీడాకారులను,, ఏస్ వి ఎన్ హరి ప్రసాద్ రెడ్డి గారు ,, మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి గారు , డాక్టర్ సుజాత రెడ్డి గారు,, క్రీడాకారుల ను అభినందిస్తూ ,,, క్రీడల అభివృద్ధి కొరకు ఆళ్లగడ్డలో శ్రీ సోమల రమణారెడ్డి అకాడమీ , వారు విష్ణు .తేజ.మేఘన.వర్షిని.కీడాకారుల పేర్లు

## భారీ వర్షాలతో కుదేలవుతున్న ఉల్లి, సజ్జ రైతులు

**చేతికొచ్చిన పంట నీళ్ల పాలవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతన్నలు.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఉల్లి,సజ్జ పంటలను సాగు చేసిన రైతులు కుదేలవు తున్నారు. సాగుచేసిన పంట చేతికొచ్చిన సమయంలో ఏకధాటిగా వర్షాలు కురవడంతో చేతికొచ్చిన పంటలు నీళ్ల పాలవుతున్నాయని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఉల్లి పంటకు సరైన ధర లేక పెట్టుబడులు కూడా రావడం లేదని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సజ్జ పంట కోసి ఆరబోసే సమయంలో వర్షాలు కురవడంతో గింజలు తడిచి మొలకెత్తుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పులు చేసి పెట్టుబడులు పెడితే వాతావరణ మార్పుల వలన చేతికొచ్చిన పంటలు వర్షార్పణం కావడంతో రైతులు ఆత్మహత్యలు వంటి చర్యలకు పాల్పడుతున్నారని పలువురు రైతులు తెలియజేస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వాలు రైతుల సంక్షేమం కొరకు కృషి చేయాలని రైతులు తెలియజేస్తున్నారు.నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరహారాన్ని అందజేయడం ద్వారా రైతులకు కాస్త ఉపశమనం కలుగుతుందని పలువురు రైతులు తెలియజేస్తున్నారు. అదేవిధంగా రైతులు పండించిన పంటలకు ఎటువంటి నిబంధనలు లేకుండా ప్రభుత్వం మద్దతు ధరను ప్రకటించి కొనుగోలు చేయాలని రైతులు తెలియజేస్తున్నారు.





## జిల్లా ఎస్పీగా ధీరజ్ కునుబిల్లి

**రాయచోటి సెప్టెంబర్ 13: (ఉదయం ప్రతినిధి)**

అన్నమయ్య జిల్లా నూతన ఎస్పీగా ధీరజ్ కు నుబిల్లి శనివారం నియమితులయ్యారు. ప్రస్తుత జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు కృష్ణా జిల్లా ఎస్పీగా బదిలీ అయ్యారు విద్యాసాగర్ నాయుడు గత ఏడాది అన్నమయ్య జిల్లా ఎస్పీగా ఇక్కడికి వచ్చారు. ఏడాదిలోనే

విద్యాసాగర్ నాయుడు బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన స్థానంలో పాడేరులో అదనపు ఎస్పీగా పనిచేస్తున్న ధీరజ్ అన్నమయ్య జిల్లాకు వస్తున్నారు..జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు అనేక సంచలనాత్మక హత్య కేసులతో పాటు దోపిడీ కేసులను ఛేదించి తనదైన గుర్తింపును తెచ్చుకున్నారు. బదిలీ అయిన ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, నూతన ఎస్పీ ధీరజ్

# మదరాసికి రజనీకాంత్ ప్రశంసలు..



శివకార్తికేయన్ నటించిన 'మదరాసి' చిత్రం బాక్సాఫీస్ దగ్గర మంచి విజయం సాధించింది. ఏఆర్ మురగదాస్ డైరెక్ట్ చేసిన ఈ సినిమాపై పలువురు సినీ ప్రముఖులు పోస్టులు పెట్టారు. తాజాగా కోలీవుడ్ సీనియర్ హీరో సూపర్ స్టార్ రజనీకాంత్ ఈ సినిమా చూసి శివకార్తికేయన్‌పై ప్రశంసలు కురిపించారు. ఆయన నటనను, యాక్షన్ సన్నివేశాలను రజనీకాంత్ మెచ్చుకున్నారు. అంతేకాకుండా శివ కార్తికేయన్ యాక్షన్ హీరోగా ఎదుగుతాడని రజనీకాంత్ ఆశీర్వదించారు. తన అభిమాన హీరో నుండి ప్రశంసలు రావడంతో శివకార్తికేయన్ సంతోషం వ్యక్తం చేశారు.

గతేడాది 'అమరన్' సినిమాతో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్టు అందుకుందుకున్న తమిళ హీరో శివకార్తికేయన్.. ఇప్పుడు లేటెస్టుగా 'మదరాసి' మూవీతో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. ఎఆర్. మురుగదాస్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ హై-ఆక్టేన్ యాక్షన్ ఎంటర్టైనర్ ఇటీవలే తెలుగు తమిళ భాషల్లో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. పాజిటివ్ టాక్ తో నడుస్తోంది. తాజాగా సూపర్ స్టార్ రజనీకాంత్ ఈ సినిమా చూసి చిత్ర బృందాన్ని అభినందించారు. శివకార్తికేయన్‌పై ప్రశంసలు కురిపించారు. రజనీకాంత్ 'మదరాసి' సినిమా చూశారనే విషయాన్ని శివకార్తికేయన్ సోషల్ మీడియాలో వెల్లడించారు. తాను దైవంగా భావించే తలైవా నుంచి ప్రశంసలు రావడం ఎంతో ఆనందంగా అందరూ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. "నా ఆరాధ్య దైవం, నా తలైవర్ సూపర్‌స్టార్ రజనీకాంత్ సార్ నుండి ఇప్పుడే 'మదరాసి'కి ప్రశంసలు అందుకున్నాను. "మై గాడ్, ఎక్సలెంట్. ఏమి పర్ఫార్మెన్స్. ఏమి యాక్షన్. సూపర్ సూపర్ శివ కార్తికేయన్. నాకు సినిమా చాలా బాగా నచ్చింది. నువ్వు యాక్షన్ హీరో అయిపోతావు. దేవుడు నిన్ను ఆశీర్వదిస్తాడు" అంటూ ఆయన ట్రేడ్‌మార్క్ నవ్వుతో పాటు నా తలైవర్ నుంచి హృదయపూర్వక శుభాకాంక్షలు వచ్చాయి. లవ్ యు తలైవా" అని శివ కార్తికేయన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.గతంలో పలు సందర్భాల్లో ఆయనపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. రజినీ సైతం శివ కార్తికేయన్ సినిమాలు చూసినప్పుడు ఇంటికి పిలిచి మరీ అభినందించారు. 'కూలీ' షూటింగ్ జరుగుతున్నప్పుడు శివకార్తికేయన్ సెట్స్ కి వెళ్లి రజనీకాంత్ ను కలిసి కాసేపు మాట్లాడి వచ్చారు. ఇప్పుడు మదరాసి సినిమాకి తాను ఎంతో ఆరాధించే హీరో నుంచి ప్రశంసలు దక్కడంతో శివ ఖుషీ అవుతున్నారు.

# సెట్స్‌లో మా అమ్మను చూసి నాన్న స్టెప్పులు మర్చిపోయారు



బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ హీరో హీరోయిన్లుగా నటించిన తాజా చిత్రం 'కిష్కింధపురి'. కౌశిక్ పెగళ్లపాటి దర్శకత్వం వహించిన ఈ హారర్ థ్రిల్లర్ ను షైన్ స్క్రీన్ బ్యానర్ పై సాహు గారపాటి నిర్మించారు. ఇప్పటికే అన్ని ఫార్మాలిటీస్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం.. శుక్రవారం(సెప్టెంబర్ 12) ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ప్రచారంలో చివరి అంకమైన ప్రీ రిలీజ్ ఈవెంట్ ను బుధవారం సాయంత్రం హైదరాబాద్ లో నిర్వహించారు. దీనికి దర్శకులు అనిల్ రావిపూడి, బుచ్చిబాబు, చిరంజీవి కుమార్తె సుస్మిత కొణిదెల ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా తన తండ్రి చిరంజీవికి అమ్మ సురేఖ అంటే కాస్త భయమని సుస్మిత నవ్వుతూ చెప్పింది. దీనికి ఉదాహరణగా ఓ సరదా ఇన్సిడెంట్ ను పంచుకున్నారు. 'మన శంకర వరప్రసాద్ గారు' సెట్స్ లో ఇవాళ ఓ చిన్న విషయం జరిగింది. ప్రస్తుతం ఓ సాంగ్ షూటింగ్ జరుగుతోంది. మా అమ్మ స్పెషల్ గా షూట్ కి వచ్చారు. అప్పటిదాకా నాన్న చాలా బాగా డ్యాన్స్ చేస్తున్నారు. సడన్ గా ఆమె వచ్చి ఎదురుగా కూర్చోవడం వల్ల డ్యాన్స్ కొంచం అటు ఇటు అవ్వడం, స్టెప్పులు మర్చిపోవడం వంటివి జరిగాయి. ఆయనపై అమ్మ ఎఫెక్ట్ పడిందని అనుకుంటున్నాను" అని సరదాగా చెప్పారు. దీంతో ఎంత మెగాస్టార్ అయినా భార్య అంటే భయపడాల్సిందే అంటూ ఫ్యాన్స్ ఫన్నీ కామెంట్స్ చేశారు. (భారీ రేటుకి 'అఖండ 2' ఓటీటీ రైట్స్.. బాలయ్య క్రేజ్ నెక్ట్స్ లెవల్ అంతే..)

తన మోస్ట్ ఫేవరెట్ జానర్ హారర్ థ్రిల్లర్ అని, 'కిష్కింధపురి' తప్పకుండా విజయం సాధించాలని సుస్మిత కోరుకున్నారు. "ట్రైలర్ మైండ్ బ్లోయింగ్ గా, ఫెంటాస్టిక్ గా ఉంది. డైరెక్టర్ కౌశిక్ ఇంటెన్స్ విజువల్స్ చూపించారు. హ్యూమర్ టచ్ ఇస్తూ చాలా ఇంట్రెస్టింగ్ ప్రజెంట్ చేశారు. కిష్కింధపురి అనే టైటిల్ తోనే అందర్నీ ఒక సూపర్ నాచురల్ వరల్డ్ లోకి ఈజీగా తీసుకెళ్ళిపోయారు. సాయి శ్రీనివాస్, అనుపమ బెస్ట్ పర్ఫార్మన్స్ ఇచ్చారు. అనుపమ చాలా మందిని భయపెట్టింది. శ్రీనివాస్ సూపర్ నాచురల్ పవర్స్ లేకుండానే భయపెట్టేశాడు. విజువల్స్, మ్యూజిక్ పెంటాస్టిక్ గా ఉన్నాయి. నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. ఈ సినిమా సూపర్ డూపర్ హిట్ అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. షైన్ స్క్రీన్ నుంచి ఏ సినిమా వచ్చినా ప్రొడక్షన్ వాల్యూస్ అద్భుతంగా ఉంటాయి" అని సుస్మిత చెప్పుకొచ్చారు.

# ఆడియన్స్.. పిచ్చోళ్లా మీరు?



మౌళి తనూజ్, శివానీ నాగారం హీరోహీరోయిన్లుగా సాయి మార్తాండ్ దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా 'లిటిల్ హార్ట్స్'. ఈటీవీ విన్ ప్రొడక్షన్ లో రూపొందిన ఈ చిత్రాన్ని బన్నీ వాసు, వంశీ నందిపాటి థియేట్రికల్ రిలీజ్ చేశారు. ఇటీవలే విడుదలైన ఈ చిత్రానికి ఆడియన్స్ నుంచి ఊహించని రెస్పాన్స్ వస్తోంది. ముఖ్యంగా యూత్ కి ఈ సినిమా బాగా కనెక్ట్ అయింది. బాక్సాఫీస్ దగ్గర మంచి వసూళ్లను రాబడుతూ దూసుకెళ్తోంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం గురువారం థ్యాంక్స్ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో హీరో హీరోయిన్లు, దర్శక నిర్మాతలు పాల్గొన్నారు. హీరో మౌళి తనూజ్ మాట్లాడుతూ.. "లిటిల్ హార్ట్స్ సినిమా కోసం టీమంతా ఎంతో కష్టపడ్డారు. ప్రతి ఒక్కరు 100% ఎఫర్ట్ పెట్టారు. అందరికీ థాంక్యూ థాంక్యూ సో మచ్. ఆడియన్స్.. పిచ్చోలా మీరు?. ఒక మంచి సినిమా వస్తే ఇంతగా సపోర్ట్ చేస్తారా?. మేము అసలు ఎక్స్పెక్ట్ చేయలేదు. మంచి సినిమా చేసామని తెలుసు. ఫస్ట్ వీక్ లో కొంతమంది వస్తారు.. టాక్ స్ప్రెడ్ అయితే ఆ నెక్స్ట్ వీక్ ఆడుతుంది అనుకున్నాం. దానికే మేం ప్రిపేర్ అయ్యాం. జనాల వరకూ తీసుకెళ్లడానికి ఫుల్ ఎఫర్ట్స్ పెట్టి ప్రమోషన్స్ చేశాం. ఓటీటీలలో సినిమాలు చేసే ప్రేక్షకులను థియేటర్ కి రప్పించడం అంటే కష్టం. అందుకే అసలు వస్తారా లేదా? అని డౌట్ ఉండేది. థియేటర్లకి రప్పించగలమా? అని భయమేసింది. కానీ ప్రీమియర్స్, ఫస్ట్ రోజు ఫుల్స్ పడ్డాయి" అని చెప్పాడు. "ఇండస్ట్రీ నుంచి పెద్ద పెద్ద వాళ్ళు అందరూ కాల్స్ చేస్తున్నారు.. ట్వీట్లు వేస్తున్నారు. బండ్ల గణేష్ అన్న కాల్ చేసి 'అమ్మా.. మౌలీ చితకమింగావ్' అన్నాడు. రవితేజ గారు కాల్ చేశారు. 'నా చిన్నప్పుడు నేను చేసిన సినిమాలాగే ఉంది. చాలా అంటే చాలా బాగా చేసావ్' అని చెప్పారు. నా ఫేవరెట్ హీరో నాని ట్వీట్ వేశారు. ఆయన ట్వీట్ చేస్తే నేను ఎక్కడో గాలిలో ఉన్నాను. ఇంకా దిగలేదు.. నేను ఇంకా గాలిలోనే ఉన్నాను. ఈ వారం అంతా గాలిలోనే ఉంటాను. నేను కిందకి దిగను. ఈ మూమెంట్ ఎంజాయ్ చేస్తున్నాను. 100% ఎంజాయ్ చేస్తున్నాను.. దాన్ని ఎవ్వడూ ఆపలేడు. థాంక్యూ సో మచ్ ఆడియన్స్. నేను ఇలాగే కష్టపడతా మంచి స్క్రిప్ట్స్ తోనే వస్తా.. మంచి మంచి సినిమాలతోనే వస్తా. మీరు నమ్మి థియేటర్ కి రండి. కచ్చితంగా ఎంటర్టైన్ చేస్తా. మీ రూపాయికి పది రూపాయలు కంటెంట్ తీసుకొస్తా. ప్రొడ్యూసర్లు రూపాయి పెడితే 10 రూపాయలు వచ్చేలాగా పని చేస్తా" అని మౌళి అన్నాడు.

# ఇద్దరు ముద్దుగుమ్మలతో సిద్ధు జొన్నలగడ్డ



సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నీరజ కోన దర్శకత్వంలో 'తెలుసు కదా' చిత్రం తెరకెక్కుతోంది. రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తోంది. థమన్ సంగీతం అందించిన ఈ చిత్రం అక్టోబర్ 17న విడుదల కానుంది. తాజాగా విడుదలైన టీజర్ ఆకట్టుకుంటోంది. సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ రొమాంటిక్ డ్రామా 'తెలుసు కదా'. ప్రముఖ స్టైలిస్ట్ నీరజా కోన ఈ చిత్రంతో డైరెక్టర్ గా పరిచయం కాబోతున్నారు. ఇందులో రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్లుగా నటిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు.ప్రమోషన్స్ లో భాగంగా మేకర్స్ ఇదివరకే రరిలీజ్ చేసిన 'మల్లికా గంధ' మ్యూజికల్ వీడియోకి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా టీజర్ యూ విడుదల చేశారు. ఇవాళ సెప్టెంబర్ 11వ తేదీ ఉదయం 11 గంటల 11 నిమిషాలకు 'తెలుసు కదా' టీజర్ ను లాంచ్ చేశారు. "ప్రేమ ఇంత గందరగోళంగా, ఇంత వినోదాత్మకంగా ఎప్పుడూ లేదు" అంటూ చిత్ర బృందం విడుదల చేసిన ఈ టీజర్ ఆకట్టుకుంటోంది. ఇందులో సిద్ధూ హీరోయిన్లని లవ్ చేస్తూ కనిపించారు. టిల్లుగాడి స్టైల్ లో చెప్పిన డైలాగ్స్ అలరిస్తున్నాయి. ఈ చిత్రానికి ఎస్. థమన్ సంగీతం సమకూర్చారు. అక్టోబర్ 17న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# కట్టె కాలే వరకూ చిరంజీవి అభిమానినే..

మెగాస్టార్ చిరంజీవి, నయనతార కలిసి నటిస్తున్న 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో విక్టరీ వెంకటేష్ కూడా కనిపించనున్నారు. అయితే ఈ సినిమాలో చిరంజీవి గారికి కొరియోగ్రఫీ చేసే అవకాశం పొందిన కొరియోగ్రాఫర్ విజయ్ తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. తన కల నెరవేరినందుకు ఆయన ఆనందానికి అవధుల్లేవని ఈ పోస్ట్ చూస్తే అర్థమవుతోంది. చిరంజీవి పాటకు కొరియోగ్రఫీ చేయాలని ప్రతి డ్యాన్సర్‌కు ఉంటుందని, 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాతో తన చిన్ననాటి కల నెరవేరిందని పొలాకి విజయ్ అన్నారు. "చిన్నప్పటి కల.. ఎవరి డ్యాన్స్ చూసి పెరిగానో.. ఎవరి డ్యాన్స్ చూసి డ్యాన్స్ మీద ఇష్టం కలిగిందో.. ఎవరి డ్యాన్స్ చూసి నేను ఇండస్ట్రీకి వెళ్లాలి అని అనుకున్నానో.. ఎవరి డ్యాన్స్ చూసి నాకు ఆయనతో ఒక ఛాన్స్ వస్తుందా? అని ఫీలయ్యానో.. అలాంటి గాడ్ ఆఫ్ డ్యాన్స్ అయిన వన్ అండ్ ఓన్లీ మెగాస్టార్ చిరంజీవి



గారికి నేను కొరియోగ్రఫీ చేసే అవకాశం రావడం నాకు దేవుడిచ్చిన పెద్ద గిఫ్ట్. 2025 నా జీవితంలో ఒక బిగ్గెస్ట్ ఇయర్ అనుకుంటున్నా" "ఈరోజు మా బాస్‌తో పనిచేసే అవకాశం రావడానికి కారణం అనిల్ రావిపూడి సర్, సుస్మిత గారు, సాహు గారు. మీ సపోర్ట్ కి థ్యాంక్స్. ఇది నాకు ఎప్పటికీ మర్చిపోలేని గిఫ్ట్. మీకెప్పటికీ కృతజ్ఞతతో ఉంటాను. సమీర్ సర్ సపోర్ట్ కి ధన్యవాదాలు. బాస్‌తో వర్క్ చేయాలనేది ప్రతి ఒక్క డ్యాన్సర్ డ్రీమ్. నాకైతే ఇంకా స్పెషల్. ఎందుకంటే నాకు ఇష్టమైన హీరో.. మా అమ్మానాన్నలకు కూడా ఇష్టమైన హీరో మెగాస్టారా చిరంజీవి. వారిద్దరి ఆశీస్సులు ఉండటం వల్ల నేను ఈరోజు ఆయన దాకా చేరుకున్నానని భావిస్తున్నా. థ్యాంక్యూ సో మచ్ చిరంజీవి సార్. ఐ లవ్ యూ ఫరెవర్. ఈ కట్టె కాలే వరకూ మీ ఫ్యాన్‌నే" అని విజయ్ తన పోస్టులో రాసుకొచ్చారు.

# రెండు బిగ్ సర్‌ప్రైజ్‌లు



'మిరాయ్' సినిమాలో తన పాత్ర గురించి తేజ మాట్లాడుతూ.. "ఒక మామూలు కుర్రాడు తన ధర్మాన్ని తెలుసుకొని, తనకి యోధులకి ఉన్న అనుబంధాన్ని తెలుసుకుని, ఒక పెద్ద ఆపదని ఆపడానికి ఎంత దూరం వెళ్తాడు? తన తల్లి ఆశయం కోసం ఎంత దూరం వెళ్తాడు? ఇతిహాసాల్లో ఉన్న సమాధానం కోసం జర్నీ చేసే క్యారెక్టర్ లో కనిపిస్తా" అని చెప్పాడు. "మన ఇతిహాసాలతో చాలా ఆర్గానిక్ గా బ్లెండ్ అయిన కథ ఇది. బలవంతంగా ఇరికించింది కాదు. శ్రీరాముడికి సంబంధించి చిన్న పోర్షన్ ఉన్నప్పటికీ, అది చాలా స్ట్రాంగ్ ఇంపాక్ట్ క్రియేట్ చేస్తుంది. అలాగే ఈ సినిమాలో రెండు సర్ ప్రైజ్ లు ఉన్నాయి. అవేంటనేది రేపు ఆడియన్స్ చూడబోతున్నారు" అని అన్నాడు.

"మిరాయ్ క్లీన్ ఫ్యామిలీ ఫిలిం. స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు యాక్షన్ అడ్వెంచర్, ఫాంటసీ, ఎమోషన్, డివోషనల్, ఎలివేషన్.. ఇలా అన్నీ ఉంటాయి. ఇది అందరికీ నచ్చే సినిమా. ముఖ్యంగా పిల్లల్ని ఎక్కువగా ఆకట్టుకునే సినిమా అవుతుంది. ఆడిటోరియం ఎక్స్పీరియన్స్ ఉన్న ఫిలిం. థియేటర్స్ లో ఎక్స్ట్రార్డినరీ ఎక్స్పీరియన్స్ ఇస్తుంది. ఒక ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ సినిమా ఇవ్వాలని ఉద్దేశంతో వర్క్ చేశాం. దాన్ని ఎచీవ్ చేశామని భావిస్తున్నాం. ప్రేక్షకులందరూ అదే ప్రేమతో మమ్మల్ని ఆదరిస్తారని కోరుకుంటున్నాను" అని తేజ అన్నాడు. సినిమాలో మొత్తం 9 యాక్షన్ బ్లాక్స్ ఉన్నాయని, ప్రతి యాక్షన్ సీక్వెన్స్ దేనికదే ఛాలెంజింగ్ గా అనిపించిందని పేర్కొన్నాడు. శ్రియ, జగపతిబాబులతో తాను చిన్నప్పుడు కలిసి నటించానని, వారితో మళ్ళీ ఇప్పుడు 'మిరాయ్'లో కలిసి పని చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చిందని తేజ సజ్జా అన్నాడు. "జగపతిబాబు, జయరాం లాంటి పెద్ద స్టార్స్ ఈ సినిమా మీద ప్యాషన్ తో చాలా బిజీగా ఉన్నప్పటికీ, మేమంతా కష్టపడుతుంటే వాళ్ళు అంతే కష్టపడ్డారు. మాతో పాటు హిమాలయాలు, నేపాల్, శ్రీలంక వచ్చారు. మైనస్ 80 డిగ్రీస్ వాతావరణంలో కూడా వర్క్ చేశారు. ఈ సినిమా కోసం అంత హార్డ్ వర్క్ చేసినందుకు వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు" "మంచు మనోజ్ క్యారెక్టర్ చాలా పవర్ ఫుల్ గా ఉంటుంది. ఒక జీవితాన్ని చూసి వచ్చిన పాత్ర. ఆ పాత్రకి ఒక ఫిలాసఫీ ఉంటుంది. ఒక పెద్ద డేంజర్ క్రియేట్ చేయగల క్యారెక్టర్. హీరో ఎలా ఎదుర్కోగలడు? అనిపించేలా ఉండే క్యారెక్టర్. టీజీ విశ్వప్రసాద్ లాంటి ఫ్యాషనేట్ ప్రొడ్యూసర్స్ ని చాలా అరుదుగా కలుస్తాం. ఎక్స్ట్రాడినరీ సినిమా చేద్దామని బిగినింగ్ నుంచి ప్రతి అడుగులో సపోర్ట్ చేశారు. చాలా ఫ్రీడం ఇచ్చి సపోర్ట్ చేశారు. ఆయన అంత స్వేచ్ఛ ఇవ్వడం వల్ల మాకు ఇంకా బాధ్యత పెరిగింది. హరి గౌర ఎక్స్ట్రాడినరీ మ్యూజిక్ ఇచ్చాడు" అని తేజ సజ్జా తెలిపాడు.

# ఓటీటీలోకి



తలైవర్ రజనీకాంత్ నటించిన 'కూలీ' చిత్రం నెల రోజుల్లోనే ఓటీటీలోకి వచ్చేసింది. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో నాగార్జున విలన్ గా నటించిన ఈ చిత్రం.. అమెజాన్ ప్రైమ్ వీడియోలో నాలుగు భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. ఆగస్టు 14న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర భారీ వసూళ్లను రాబట్టింది. మిక్స్డ్ టాక్ వచ్చినప్పటికీ ప్రపంచవ్యాప్తంగా రూ.500 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసింది. అయితే ఇప్పుడు ఈ సినిమా ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా 'కూలీ' మూవీ స్ట్రీమింగ్ అవుతోంది. తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ చేయబడింది. ఇప్పటి వరకూ చిన్న మీడియం రేంజ్ సినిమాలు మాత్రమే నెల రోజుల్లో డిజిటల్ ఫ్లాట్ ఫామ్స్ లోకి వస్తున్నారు. రజనీకాంత్ లాంటి స్టార్ హీరో నటించిన సినిమా కూడా నెల రోజుల్లోనే ఓటీటీలోకి రావడం గమనార్హం.

# ఎన్టీఆర్ స్టైల్‌లో కాలర్ ఎగరేసిన బెల్లంకొండ..



బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ నటించిన 'కిష్కింధపురి' చిత్రం విడుదలకి సిద్ధంగా ఉంది. ప్రీ రిలీజ్ ఈవెంట్లో సాయి శ్రీనివాస్ సినిమాపై నమ్మకంగా మాట్లాడారు. ఇది ఒక కొత్త తరహా హారర్ థ్రిల్లర్ అని, ప్రేక్షకులకు సరికొత్త అనుభూతినిస్తుందని అన్నారు. సినిమా చూసిన తర్వాత ప్రతి ఒక్కరూ భయపడతారని, దర్శకుడు కౌశిక్ గొప్ప స్థాయికి వెళ్తారని ఆయన పేర్కొన్నారు. ఫోన్ పక్కన పెట్టి సినిమా చూడమని సాయి శ్రీనివాస్ ప్రేక్షకులను కోరారు. హీరో సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ.. "మేము ఎంతో కష్టపడి 'కిష్కింధపురి' సినిమా చేశాం. చాలా ప్యాషనేట్ గా ఒక కొత్త జానర్ లో మన తెలుగు ఆడియన్స్ కి ఒక కొత్త ఎక్స్పీరియన్స్ ఇవ్వాలనుకున్నాం. దానికి అనిల్ రావిపూడి, బుచ్చిబాబు, సుస్మిత వచ్చి సపోర్ట్ చేయడం ఆనందంగా ఉంది. ఒక మంచి పాయింట్ ని కమర్షియల్ సినిమా ద్వారా ఇంపాక్ట్ ఫుల్ గా చెప్తే దాని రీచ్ వేరు. 'పెద్ది' సినిమాలో ఒక షాట్ పెట్టారు. ఆ ఒక్క షాట్ తో నాకు తెలిసి లక్షల టికెట్లు తెగుతాయి. సినిమా చాలా చాలా పెద్ద హిట్ అయి, నిర్మాత సతీష్ కి మంచి పేరు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా" అని అన్నారు. "కిష్కింధపురి సినిమా సెప్టెంబర్ 12న వస్తుంది. భయ్యా.. భయపడటం కూడా ఒక ఆర్ట్. ఈ సినిమాతో అందర్నీ భయపెడతాం. మంచి విజువల్స్, సౌండ్స్, మంచి కథ చూశామనే సంతృప్తి ప్రేక్షకులకు ఉంటుంది. మ్యూజిక్ డైరెక్టర్ చేతన్ ఇరగదీసాడు భయ్యా. బద్దలు కొట్టేయబోతున్నారు. ఫస్ట్ నుంచి ఎండ్ ఫ్రేమ్ వరకు రెండు గంటలు హుక్ అయిపోయి చూస్తారు. నేను ఈ మధ్య ఇచ్చిన స్టేట్మెంట్ చాలా వైరల్ అవుతుంది. '10 నిమిషాల తర్వాత మీరు ఫోన్ పట్టుకుంటే నేను ఫిలిం ఇండస్ట్రీ వదిలేస్తాను' అని అన్నాను. బతకాలనుకుంటుంది ఇక్కడే.. కట్టే కాలే వరకు తెలుగు ఫిలిం ఇండస్ట్రీనే నా లైఫ్. నాకు అర్థం కాని లాజిక్ ఏంటంటే అసలు సినిమా థియేటర్ కి ఫోన్ ఎందుకు?. హ్యాపీగా ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకొని జేబులో పెట్టుకొని సినిమా చూడండి"

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,